12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు
విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 13 సంచిక : 33 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 7 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :13 ISSUE :33 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 7 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వద్దు..

## రాజధాని పనులపై చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు



- నెలకు రూ.2 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేయాలని లక్ష్యం
- గత నెలలో రూ.1,345 కోట్ల పనులు జరిగాయని అధికారులు వెల్లడి
- ఔటర్ రింగ్ రోడ్డుపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశం
- ప్రస్తుతం 41 వేల మంది కార్మికులతో కొనసాగుతున్న పనులు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. రాజధాని ప్రాంతంలో ప్రతి నెలా కనీసం రూ. 2 వేల కోట్ల విలువైన పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణతో పాటు వివిధ నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.గత నెలలో రాజధాని పరిధిలో రూ. 1,345 కోట్ల విలువైన పనులు పూర్తయినట్లు అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు. నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా చేరుకోవాలంటే పనుల వేగాన్ని మరింత పెంచాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం అమరావతిలో 152 ప్రాజెక్టులకు సంబంధించి సుమారు 41 వేల మంది కార్మికులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని మంత్రి నారాయణ వివరించారు. వివిధ నిర్మాణ సంస్థలు చేపట్టిన పనుల పురోగతిని సీఎం స్వయంగా

ఆరా తీశారు.రాజధాని అభివృద్ధిలో కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ప్రాజెక్టు పనులను త్వరితగతిన పట్టాలెక్కించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చోటుచేసుకోకూడదని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.



## టీడీపీ అంతర్గత వివాదాలపై పల్లా శ్రీనివాసరావు దృష్టి..

### నేతలకు కీలక సూచనలు

- తిరువూరు టీడీపీ వివాదంపై రంగంలోకి దిగిన పల్లా శ్రీనివాసరావు
- ఎమ్మెల్యే కొలికపూడి, బాలకోటయ్యలకు కీలక సూచనలు
- దెందులూరు టోల్‌ప్లాజా ఘటనపైనా విచారణ
- చింతమనేని నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న శ్రీనివాసరావు
- క్రమశిక్షణ పాటించాలని నేతలకు స్పష్టం

పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాల పరిష్కారంపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక దృష్టి సారించారు. తిరువూరు నియోజకవర్గంతో పాటు దెందులూరు ఎమ్మెల్యేకు సంబంధించిన వివాదాలపై ఆయన లోతుగా విచారణ చేపట్టారు. ఈ క్రమంలో సంబంధిత నేతలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పిలిపించి, వారి నుంచి వివరణ కోరారు.ముందుగా,

- మిగతా 2లో

## స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా.. సుప్రీంకోర్టులో గెలుస్తాం

- ఢిల్లీలో న్యాయ నిపుణులతో చర్చలు జరిపిన టీడీపీ నేతలు
- బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని రామ్మోహన్ నాయుడు ప్రశ్న
- బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని మండిపాటు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల కు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు సుప్రీం కోర్టులోనూ పూర్తి అవకాశం ఉందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఈ లక్ష్యంతోనే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును

- మిగతా 2లో



## 100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత.. చంద్రబాబు హర్షం

- స్త్రీశక్తి పథకం కింద 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు పూర్తి
- రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం
- ఈ పథకం ద్వారా మహిళలకు రూ.3,550 కోట్ల ఆదా జరిగిందన్న సీఎం
- మహిళలతో పాటు ఆర్టీసీ సిబ్బందికి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు

ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకం చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 100 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్నారు. ఈ ఘనత పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆదరణ, మాతృమూర్తుల ఆమోదంతోనే ఈ విజయం

- మిగతా 2లో





## వాయు సేన కొత్త అధిపతిగా.. ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్

పెన్ పవర్ డెస్క్:భారత వాయుసేన 29వ నూతన అధిపతిగా ఎయిర్ మా ర్షల్ ఆశుతోష్ దీక్షిత్ నియమితుల య్యారు. ప్రస్తుతం వాయుసేన వైస్ చీఫ్‌గా సేవలందిస్తున్న ఆయన, అక్టోబర్ 31 నుంచి

వివరాలు 2లో..



## 5 అసెంబ్లీ,1 లోక్‌సభకు బైపోల్స్..

### అక్టోబర్ 9న ఎన్నికల ఫలితాలు

పెన్ పవర్ డెస్క్:తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం ,కేంద్రపాలిత ప్రాం తం పుదుచ్చేరిలో ఐదు అసెంబ్లీ స్థానాల కు, ఒక లోక్‌సభ నియోజకవర్గానికి మంగళవారం ఉప ఎన్నికలు జరిగాయి. పోలింగ్ జరిగిన నియోజకవర్గాలలో తమిళనాడులోని

వివరాలు 2లో..



## ఒక్క మిల్లీమీటర్ మా భూభాగంలోకి వచ్చినా తీవ్ర పరిణామాలు తప్పవు

### దక్షిణ కొరియాకు ఉత్తర కొరియా హెచ్చరిక

వివరాలు 2లో..

## ఢిల్లీ ఆకాశవాణి భవన్ వద్ద ఉద్రిక్తత

### పోలీసుల అదుపులో రాహుల్ గాంధీ, ప్రియాంక..

- సీఈసీ రాజీనామా కోరుతూ ఢిల్లీలో విపక్షాల భారీ నిరసన
- పార్లమెంట్ నుంచి ఈసీ కార్యాలయానికి ఇండియా కూటమి ర్యాలీ
- బారికేడ్లు ఎక్కి నిరసన తెలిపిన రాహుల్ గాంధీ
- రాహుల్, ప్రియాంక, అఖిలేశ్ సహా పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఆకాశవాణి భవన్‌లో బైఠాయించి కొనసాగుతున్న ఆందోళన



పెన్ పవర్ డెస్క్:దేశ రాజధాని ఢిల్లీ మంగళవారం విపక్షాల ఆందోళనతో దద్దరిల్లింది. ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'ఇండియా' కూటమి చేపట్టిన నిరసన కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు, హైడ్రామాకు దారితీసింది. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు ఎంపీలను

- మిగతా 2లో



## చిన్న పరిశ్రమలకు రూ.10వేల కోట్లు పెట్టుబడులు..

### రవాణా రంగానికి మాస్టర్ ప్లాన్: కేంద్ర కేబినెట్

**ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీ అయిన కేంద్ర మంత్రివర్గం దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా 2 కీలక చారిత్రాత్మక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి రూ.10వేల కోట్ల కేటాయింపుతో పాటు.. రవాణా అండ్ లాజిస్టిక్స్ రంగాన్ని సమన్వయం చేయడానికి 'ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ అథారిటీ' ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.**

పెన్ పవర్ డెస్క్: దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో వృద్ధి దశలో ఉన్న కంపెనీలకు ఈ 'ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్' ద్వారా ప్రత్యక్ష ఈక్విటీ పెట్టుబడులు అందనున్నాయి. ఇప్పటివరకు మార్కెట్లో ఉన్న మెజారిటీ ఫండ్స్ అన్నీ కేవలం ప్రారంభ దశలో ఉన్న మైక్రో పరిశ్రమలకే పరిమితం కావడం వల్ల గ్రోత్-స్టేజ్ క్యాపిటల్ కొరత తీవ్రంగా ఉంది. ఈ లోపాన్ని సరిదిద్దేందుకే ప్రభుత్వం రూ. 10వేల కోట్లతో ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తోందని కేంద్రం వెల్లడించింది.

- మిగతా 2లో

## పాక్ గూఢచర్య నెట్‌వర్క్‌ను ఛేదించిన ఏపీ ఇంటెలిజెన్స్.. ఇద్దరి అరెస్ట్

- ఆపరేషన్ ఫైర్‌వాల్-2026తో పాక్ గూఢచర్య ముఠా గుట్టురట్టు
- విశాఖ నేవీ స్థావరాల సమాచారమే లక్ష్యంగా కుట్ర
- 13 మంది నేవీ సిబ్బంది సహా 18 మందిపై నిఘా
- విశాఖ, కోయంబత్తూర్‌లలో ఇద్దరిని అరెస్ట్ చేసిన అధికారులు
- డబ్బు కోసం రహస్య సమాచారం చేరవేసినట్లు ఆరోపణలు

- మిగతా 2లో





## హోర్ముజ్ లో వాణిజ్య నౌకపై క్షిపణి దాడి..

### 11 మంది భారతీయ నావికులకు గాయాలు

పెన్ పవర్ డెస్క్:హోర్ముజ్ జలసంధి సమీపంలోని ఒమన్ తీరంలో పనామా జెండాతో ప్రయాణిస్తున్న ఎంటీ ఆన్ పీస్ వాణిజ్య నౌకపై క్షిపణి దాడి జరిగింది. ఈ ఘటనలో నౌకలో ఉన్న

- మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్ల భయంతోనే వైసీపీ కోర్టులకు వెళుతోంది

- బీసీల సంక్షేమంపై వైసీపీకి చిత్తశుద్ధి లేదన్న మండిపల్లి
- 34 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరుతామన్న మంత్రి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిదే విజయమని ధీమా

పెన్ పవర్ డెస్క్:స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందనే భయంతోనే వైసీపీ కోర్టులను ఆశ్రయిస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# తప్పుకుంటే గౌరవం

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయడమే మంచిదా ? అయన కొనసాగడం వల్ల భవిష్యత్తులో భారత ఎన్నికల వ్యవస్థలో ఏం జరిగినా అందులో తప్పులేకపోయినా ఆయనపైనే విపక్షాలు పడే అవకాశముందని అంటున్నారు. జ్ఞానేశ్ కుమార్ స్వచ్ఛందంగా రాజీనామా చేసి బయటకు వెళ్లడమే మంచిదన్న సూచనలు వినపడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక ఎన్నికల కమిషనర్ మీద ఇలాంటి ఆరోపణలు రావడం బహుశ ఇదే తొలిసారి. అయితే జ్ఞానేశ్ కుమార్ కొనసాగుతూ రానున్న కాలంలో జరిగే ఏ ఎన్నికల్లోనైనా గెలుపోటములకు ఆయనను బాధ్యులుగా చేయడం గ్యారంటీ. అందుకే స్వచ్ఛందంగా తప్పుకోవడం మంచిదని చెబుతున్నారు. జ్ఞానేశ్ కుమార్ వైఖరిపై ప్రతిపక్ష పార్టీలు, ప్రజాస్వామ్య రక్షణ వేదికలు మరియు కొందరు మాజీ పౌర సర్వీసుల అధికారులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

**నమ్మకం .. విశ్వసనీయత...**

ఎన్నికల సంఘంపై ప్రజల్లో నమ్మకం, విశ్వసనీయత తగ్గుతుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఇతర ఎన్నికల కమిషనర్లను సంప్రదించకుండా జ్ఞానేశ్ కుమార్ దాదాపు 14 సార్లు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. దీనివల్ల ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదనే భావన ప్రజల్లో పెరిగి, భవిష్యత్ ఎన్నికల ఫలితాలపై ప్రజలకు నమ్మకం తగ్గే ప్రమాదం ఉంది. దేశవ్యాప్తంగా చేపట్టిన 'ఆ×=' ప్రక్రియలో భాగంగా దాదాపు 13 కోట్ల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారని, ఇది ఒక వర్గానికి లేదా ప్రతిపక్షాలకు నష్టం చేకూర్చేలా ఉందనే ఆరోపణలు ఉన్నాయి.

**ఫామ్-6 మార్పులతో ...**

కొత్తగా ఓటు నమోదు చేసుకునే ఫామ్-6 లో సుప్రీంకోర్టు అనుమతి లేకుండానే మార్పులు చేశారనే విమర్శలను ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నాయి. రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో లక్షలాది మంది అర్హులైన పౌరులు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని విపక్షాలు ఆందోళన చెందుతున్నాయి. ఎన్నికల సంఘంలోని మిగిలిన ఇద్దరు కమిషనర్లు ఓటర్ల డేటాబేస్ భద్రత, కేంద్రీకరణపై లిఖితపూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు నివేదికలు వచ్చాయి. ముగ్గురు సభ్యుల కమిషన్‌లో సయోధ్య లేకపోతే, భవిష్యత్తులో కీలకమైన ఎన్నికల నిర్వహణ సమయాల్లో త్వరితగతిన, పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవడం కష్టమవుతుంది. భారత ప్రధాన న్యాయమూర్తి ని సెలక్షన్ కమిటీ నుంచి తొలగించి, కేంద్ర ప్రభుత్వ మంత్రిని చేర్చుతూ తీసుకువచ్చిన 2023 కొత్త చట్టం ప్రకారం నియమితులైన మొదటి ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్. కేంద్ర ప్రభుత్వ అనుకూల అధికారిగా ఈయనపై ముద్ర పడటం వల్ల, భవిష్యత్తులో ఈసీ తీసుకునే ఏ నిర్ణయాన్నైనా ప్రతిపక్షాలు అంగీకరించే పరిస్థితి ఉండదు. నిరంతరం రాజకీయ ఘర్షణలు... నిరసనలు కొనసాగుతూనే ఉంటాయి.

**పాత కేసులు తెరపైకి రావడం...**

కేరళ కేడర్‌కు చెందిన జ్ఞానేశ్ కుమార్‌పై 20 ఏళ్ల నాటి ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టు అవినీతి, ఒక ఇంజనీర్ ఆత్మహత్యకు సంబంధించిన పాత కేసుపై కేరళ ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఒక అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి విచారణలు ఎదుర్కోవడం వల్ల పదవికి ఉన్న నైతికత దెబ్బతింటుంది. ప్రస్తుతం ఈ అంశాలన్నింటిపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. ఎన్నికల సంఘం నిర్ణయాలు ఏకగ్రీవంగా లేదా మెజారిటీతో జరగాలని కోర్టు స్పష్టం చేస్తూ, ఈ ఆరోపణలపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది.

## స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా..
# సుప్రీంకోర్టులో గెలుస్తాం

- మొదటి పేజి తరువాయి

ఆశ్రయించిందని తెలిపారు. ఢిల్లీలో ఈరోజు న్యాయనిపుణులతో అచ్చెన్నాయుడు, అనగాని సత్య ప్రసాద్, పార్థసారథి, రామ్మోహన్ నాయుడు చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని ప్రశ్నించారు. వారికి రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. 34 శాతం కోటాను పునరుద్ధరిస్తే బీసీలకు సుమారు 16,800 పదవులు దక్కుతాయని... ఇది రాజకీయ అంశం కాదని, సామాజిక న్యాయానికి సంబంధించిన విషయమని స్పష్టం చేశారు. కొన్ని రాష్ట్రాలు బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చే మార్గాలను అన్వేషిస్తున్నాయని, ప్రభుత్వం కూడా సమస్యను జటిలం చేయకుండా పరిష్కారం కోసం చూస్తోందని వివరించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం చట్టాన్ని సవరించకుండానే రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి ఎందుకు తగ్గించిందని నిలదీశారు. దీనివల్ల వేలాది మంది బీసీ నేతలు పదవులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 1987లో టీడీపీనే బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిందని, ఆ తర్వాత చంద్రబాబు హయాంలో దాన్ని 34 శాతానికి పెంచారని గుర్తుచేశారు.

# 100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత.. చంద్రబాబు హర్షం

- మొదటి పేజి తరువాయి

సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభమైన స్త్రీశక్తి పథకం, 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలను పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణం. రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారంటే ఈ పథకం వారి జీవితాల్లో ఎంతగా భాగమైపోయిందో అర్థమవుతోంది" అని తెలిపారు. చదువుకునే విద్యార్థినులు, ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, రోజువారీ ఉపాధి కోసం ప్రయాణించే వారికి ఉచిత బస్సు ప్రయాణం ఎంతో శక్తినిచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గించి, తమ అవసరాల కోసం స్వేచ్ఛగా ప్రయాణించే భరోసాను ఈ పథకం అందిస్తోందన్నారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా మహిళలు రూ.3,550 కోట్ల మేర ఆదా చేసుకున్నారని, ఇలా ఆదా అయిన ప్రతి రూపాయి వారి పిల్లల చదువుకు, కుటుంబ అవసరాలకు ఉపయోగపడాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధ్యం చేసినందుకు రాష్ట్రంలోని మహిళలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా, పథకం విజయవంతం కావడంలో అహర్నిశలు కృషి చేసిన ఆర్టీసీ యాజమాన్యానికి, సిబ్బందికి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

2024 ఎన్నికల వేళ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో స్త్రీ శక్తి పథకం ముఖ్యమైనది. ఈ పథకాన్ని 2025 ఆగస్టు 15 నుంచి అమల్లోకి తెచ్చారు.

# పాక్ గూఢచర్య నెట్‌వర్క్‌ను ఛేదించిన ఏపీ ఇంటెలిజెన్స్.. ఇద్దరి అరెస్ట్

భారత నావికాదళానికి చెందిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తున్న పాకిస్థాన్ గూఢచర్య నెట్‌వర్క్‌ను ఆంధ్రప్రదేశ్ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం ఛేదించింది. "ఆపరేషన్ ఫైర్‌వాల్-2026" పేరుతో చేపట్టిన ఈ భారీ ఆపరేషన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా దాడులు నిర్వహించి ఇద్దరిని అరెస్ట్ చేశారు. ముఖ్యంగా విశాఖపట్నంలోని కీలక రక్షణ స్థావరాల సమాచారాన్ని శత్రు దేశానికి చేరవేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

ఈ కేసులో మొత్తం 18 మంది అనుమానితులపై నిఘా పెట్టినట్లు కౌంటర్ ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి. వీరిలో 13 మంది నేవీ సిబ్బంది కూడా ఉండటం సంచలనం సృష్టిస్తోంది. 12 ప్రత్యేక బృందాలు ఏకకాలంలో కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక సహా 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సోదాలు జరిపాయి. నిందితులు పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లతో ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ చానెళ్ల ద్వారా సంప్రదింపులు జరిపినట్లు ఆధారాలు సేకరించారు. వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలను విశ్లేషిస్తున్నారు.

అరెస్టయిన వారిలో విశాఖపట్నానికి చెందిన కాంట్రాక్టు డ్రైవర్ అన్నం సాయి వరప్రసాద్ ఒకరు. ఇతను నేవీ, ఇతర రక్షణ స్థావరాలకు సంబంధించిన రహస్య సమాచారాన్ని డబ్బు కోసం పాక్ ఏజెంట్‌కు

చేరవేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అతనికి అక్టోబర్ 14 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించగా, ప్రస్తుతం విశాఖ జిల్లా జైలులో ఉన్నాడు.

రెండో నిందితుడు కోయంబత్తూర్‌కు చెందిన నేవీ ఉద్యోగి ప్రదీప్ ముఖర్జీ. పాకిస్థాన్ ఏజెంట్‌కు సంబంధించిన వాట్సాప్ ఖాతాను యాక్టివేట్ చేయడానికి అవసరమైన ఓటీపీని ఇతను షేర్ చేసినట్లు గుర్తించారు. ట్రాన్సిట్ వారెంట్‌పై అతన్ని విజయవాడకు తరలించారు. ఇతనికి కూడా అక్టోబర్ 14 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించగా, విజయవాడ జిల్లా జైలులో ఉంచారు. జాతీయ భద్రతకు సంబంధించిన అంశం కావడంతో ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించేందుకు అధికారులు నిరాకరిస్తున్నారు. మిగిలిన అనుమానితుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది.

## ఒక్క మిల్లీమీటర్ మా భూభాగంలోకి వచ్చినా తీవ్ర పరిణామాలు తప్పవు

ఇరు కొరియాల మధ్య మరోసారి తీవ్ర ఉద్రిక్తతలు రాజుకున్నాయి. తమ భూభాగంలోకి ఒక్క మిల్లీమీటర్ అడుగుపెట్టినా తక్షణమే, అత్యంత శక్తిమంతంగా ప్రతిఘటిస్తామని ఉత్తర కొరియా మంగళవారం దక్షిణ కొరియాను తీవ్రంగా హెచ్చరించింది. సరిహద్దులో ఇటీవల జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడు ఘటనపై దక్షిణ కొరియా తీసుకుంటున్న చర్యల నేపథ్యంలో ఈ హెచ్చరికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సెప్టెంబర్ 21న ఇరు దేశాల సరిహద్దులోని సైనిక రహిత ప్రాంతం (ఔఢ్గీ) దక్షిణ భాగంలో జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడులో ఇద్దరు దక్షిణ కొరియా సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ పేలుళ్లకు ఉత్తర కొరియానే కారణమని, వారు ఉద్దేశపూర్వకంగానే మైన్‌లను అమర్చారని దక్షిణ కొరియా సైన్యం దర్యాప్తులో పేర్కొంది. దీనికి ప్రతిస్పందనగా, ఐక్యరాజ్యసమితి కమాండ్ (ఖచీజ) సహకారంతో దక్షిణ కొరియా ఆ ప్రాంతంలో మైన్‌లను తొలగించే ఆపరేషన్‌ను చేపట్టింది. దీన్ని ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాత్మక చర్యగా దక్షిణ కొరియా రక్షణ మంత్రి కాంగ్ షిన్-చుల్ అభివర్ణించారు.

ఈ పరిణామాలపై ఉత్తర కొరియా విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. ల్యాండ్‌మైన్ పేలుడుతో తమకు ఎలాంటి సంబంధం లేదని, ఆ మేరకు ఆరోపణలను పూర్తిగా ఖండించింది. దక్షిణ కొరియా ఉద్దేశపూర్వకంగా కట్టుకథ అల్లి, తమపై నిందలు వేస్తోందని, అంతర్జాతీయంగా తమ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించింది. "ఒకవేళ దక్షిణ కొరియా సైనికులు సరిహద్దు రేఖను దాటి మా భూభాగంలోకి ప్రవేశిస్తే, మా సరిహద్దు దళాలు తక్షణమే శక్తిమంతమైన ప్రతిచర్య తీసుకుంటాయి" అని ఆ ప్రకటనలో హెచ్చరించింది. ఈ వివాదానికి ప్రధాన కారణం సరిహద్దు రేఖ (వీఱూ)పై స్పష్టత లేకపోవడమేనని వాదనలు వినిపిస్తున్నాయి. 1953 యుద్ధ విరమణ ఒప్పందం సమయంలో ఏర్పాటు చేసిన 1,292 సరిహద్దు గుర్తింపు చిహ్నాలలో చాలా వరకు కాలక్రమేణా దెబ్బతినడంతో, ప్రస్తుతం కేవలం 200 మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో సరిహద్దు రేఖపై నెలకొన్న అనిశ్చితిని పరిష్కరించడానికి చర్చలు జరపాలని దక్షిణ కొరియా ప్రతిపాదించినప్పటికీ, అందుకు తాము సిద్ధంగా లేమని ఉత్తర కొరియా స్పష్టం చేసింది. తమ సార్వభౌమాధికారానికి సంబంధించిన విషయాల్లో చర్చలకు తావులేదని, బల ప్రయోగంతోనే తమ భూభాగాన్ని కాపాడుకుంటామని తేల్చి చెప్పింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది.

# ఢిల్లీ ఆకాశవాణి భవన్ వద్ద ఉద్రిక్తత

- మొదటి పేజి తరువాయి

పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం 'నిర్వాచన్ సదన్' వైపు నిరసన ర్యాలీగా బయలుదేరారు. అయితే, ఆకాశవాణి భవన్ సమీపంలో పోలీసులు భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, నేతలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో రాహుల్ గాంధీ బారికేడ్లు ఎక్కి, చేతిలో జాతీయ జెండాను ప్రదర్శిస్తూ తన నిరసనను తీవ్రతరం చేశారు. అనంతరం ఇతర నేతలతో కలిసి రోడ్డుపైనే బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఢిల్లీ పోలీసులు రంగప్రవేశం చేసి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, టీఎంసీ, శివసేన (యూబీటీ) సహా పలువురు విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని బస్సుల్లోకి ఎక్కించారు. ఓటర్ల జాబితాల సవరణలో పారదర్శకత లోపించిందని, అవకతవకలు జరుగుతున్నాయని విపక్షాలు గత కొద్ది వారాలుగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నాయి. ఈసీలో అంతర్గత విభేదాలు ఉన్నాయని కూడా వార్తలు వచ్చాయి. దీనిపై రాహుల్ సోషల్ మీడియాలోనూ స్పందించారు. "జ్ఞానేశ్, ఇక ముగిసింది. రాజీనామా చేయాల్సిన సమయం వచ్చింది" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# చిన్న పరిశ్రమలకు రూ.10వేల కోట్లు పెట్టుబడులు..

- మొదటి పేజి తరువాయి

ఈ ఫండ్ ద్వారా వచ్చే పెట్టుబడులతో ఎస్ఎంఈలు తమ వ్యాపార కార్యకలాపాలను విస్తరించుకోవడంతో పాటు, ఆధునిక సాంకేతికతను జోడించడం, గ్లోబల్ వాల్యూ చైన్‌లో భాగస్వామ్యం కావడం సులభమవుతుంది. ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాల్లోని పారిశ్రామిక క్లస్టర్లలో ఉన్న చిన్న, మధ్యతరహా మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లకు ఈ నిధుల్లో ఎక్కువ భాగం కేటాయించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఇక రవాణా రంగానికి సంబంధించి దేశంలో వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు స్పెషల్ పర్పస్ వెహికల్ రూపంలో ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ అథారిటీ (ఝూూ) ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రోడ్లు, రైల్వేలు, పోర్టులు, సివిల్ ఏవియేషన్, జలమార్గాలు వంటి అన్ని రవాణా విభాగాలను అనుసంధానిస్తూ ఈ సంస్థ 10 ఏళ్లలో

జాతీయ రవాణా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించనుంది. రూ.500 కోట్లు అంతకంటే ఎక్కువ ఖర్చు అయ్యే మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల టెక్నికల్ అప్రైజల్‌తో పాటు, జీఎస్టీ ఈ-వే బిల్లులు, ఫాస్టాగ్, వాహన్ వంటి ఆధునిక డాటా సోర్సెస్ ఆధారంగా 'నేషనల్ ట్రాన్స్‌పోర్ట్ డాటా రిపాజిటరీ'ని కూడా ఝూూ నిర్మించనుంది. తాజా నిర్ణయాలతో దేశంలో లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గి, రవాణా రంగం మరింత వేగవంతమై భారత్ గ్లోబల్ కాంపిటిటివ్‌నెస్‌లో ముందుండేలా కేంద్రం పకడ్బందీ ప్లాన్స్ సిద్ధం చేస్తోంది.

# బీసీ రిజర్వేషన్ల భయంతోనే వైసీపీ కోర్టులకు వెళుతోంది

- మొదటి పేజి తరువాయి

మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల్లోకి వెళ్లి పనిచేసే సత్తా వైసీపీకి లేదని, ప్రభుత్వంపై బురదజల్లడమే లక్ష్యంగా ఆరోపణలు చేయడం, కేసులు వేయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని మంత్రి విమర్శించారు. బీసీల సంక్షేమం, వారి రాజకీయ సాధికారతపై వైసీపీకి ఎలాంటి చిత్తశుద్ధి లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు, రాజ్యాంగ హక్కులకు అనుగుణంగానే తమ కూటమి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోందని తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి అందాయని, 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం కింద గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని మండిపల్లి వివరించారు. గృహ నిర్మాణం, ఉద్యానవన రంగాల అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి పార్టీలు పూర్తి సన్నద్ధంగా ఉన్నాయని, ప్రజల మద్దతుతో వార్డు స్థాయి నుంచి మేయర్ పదవి వరకు నిర్ణయాత్మక విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# హార్ముజ్ లో వాణిజ్య నౌకపై క్షిపణి దాడి..

- మొదటి పేజి తరువాయి

11 మంది భారతీయ నావికులు గాయపడ్డారు. ప్రమాద సమయంలో నౌకలో మొత్తం 19 మంది సిబ్బంది ఉండగా, వారిలో 17 మంది భారతీయులు ఉన్నారు. మొత్తం 12 మంది సిబ్బంది గాయపడగా, వారిలో 11 మంది భారతీయ పౌరులు ఉన్నారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ( మంగళవారం(అక్టోబర్6) ధృవీకరించింది. గాయపడిన సిబ్బందిని ఒమన్ లోని ఖసాబ్ కు తరలించి చికిత్స అందిస్తున్నారని వీజూూ తెలిపింది. గాయపడిన భారతీయ నావికులకు ఒమన్ అధికారులు చేసిన సహాయానికి ధన్యవాదాలు తెలిపింది. హార్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌక పై దాడిని భారత్ ఖండించింది. ఆ ప్రాంతంలో నౌకా రవాణాపై కొనసాగుతున్న దాడుల పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. హార్ముజ్ లో శాంతి నెలకొల్పేందుకు ఇలాంటి దాడులను తక్షణమే నిలిపివేయాలని పిలుపునిచ్చింది. చమురు రవాణాకు ఎంతో కీలకమైన ఈ అంతర్జాతీయ జలమార్గాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని కోరింది.

## వాయు సేన కొత్త అధిపతిగా..
## ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్

- మొదటి పేజి తరువాయి

ఈ బాధ్యతలను స్వీకరించనున్నారు. ప్రస్తుత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ అదే రోజున పదవీ విరమణ చేయనున్నారు. ఆశుతోష్ 1986 డిసెంబర్ 6న వాయుసేన ఫైటర్ స్ట్రీమ్‌లో చేరారు. దాదాపు 4 దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయనకు 3వేల500 గంటలకు పైగా విమానాలను నడిపిన అనుభవం ఉన్నది. కార్గిల్ యుద్ధ సమయంలో ఆపరేషన్ సఫేద్ సాగర్, ఆపరేషన్ రక్షక్, ఆపరేషన్ సిందూర్ లో ఆయన కీకల పాత్ర పోషించారు. భారతదేశ రక్షణ రంగంలో స్వయంసమృద్ధి (ఆత్మనిర్భరత) సాధనలో భాగంగా స్వదేశీ యుద్ధ విమానం ౧ాజూ తేజస్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంలో అయనది కీరోల్. దేశానికి ఆయన అందించిన సేవలకు గానూ పీవీఎస్ఎం, ఏవీఎస్ఎం, వీఎం, వీఎస్ఎం వంటి విశిష్ట సేవా పతకాలు లభించాయి.

# టీడీపీ అంతర్గత వివాదాలపై పల్లా శ్రీనివాసరావు దృష్టి..

- మొదటి పేజి తరువాయి

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ బాలకోటయ్య మధ్య తలెత్తిన విభేదాలపై పల్లా శ్రీనివాసరావు ఆరా తీశారు. ఇరువురితో విడివిడిగా సమావేశమై, వారి మధ్య ఉన్న పరస్పర ఆరోపణలు, పార్టీకి అందిన ఫిర్యాదులపై సమగ్రంగా చర్చించారు. పార్టీ అంతర్గత వ్యవహారాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని, అనవసర వివాదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని వారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌పై వచ్చిన టోల్‌ప్లాజా ఘటన ఆరోపణలపైనా పల్లా శ్రీనివాసరావు విచారణ జరిపారు. ఈ ఘటనకు సంబంధించిన వాస్తవాలను చింతమనేని ప్రభాకర్‌ని అడిగి తెలుసుకున్నారు. టోల్‌ప్లాజా సిబ్బంది, లారీ డ్రైవర్లు అందించిన సమాచారం మేరకు ఈ వివాదంతో చింతమనేనికి ఎటువంటి సంబంధం లేదని ప్రాథమికంగా నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరాలను పల్లా శ్రీనివాసరావు సేకరించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో మాట్లాడిన ఆయన, వ్యక్తిగత విమర్శలకు లోనుకాకుండా పార్టీ క్రమశిక్షణను, ఐక్యతను కాపాడాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ ప్రయోజనాలే పరమావధిగా పనిచేయాలని స్పష్టం చేశారు.

# 5 అసెంబ్లీ,1 లోక్‌సభకు బైపోల్స్.. అక్టోబర్ 9న ఎన్నికల ఫలితాలు

- మొదటి పేజి తరువాయి

మదు రాంతకం , ధారపురం, పుదుచ్చేరిలోని తట్టన్‌చావడి, పశ్చిమ బెంగాల్‌లోని రేజినగర్ , నందిగ్రామ్, అస్సాంలోని నాగావ్ లోక్‌సభ స్థానం ఉన్నాయి. శుక్రవారం (అక్టోబర్ 9) అన్ని స్థానాలకు ఓట్ల లెక్కింపు జరగనుంది. పశ్చిమ బెంగాల్‌లోని నందిగ్రామ్, రేజినగర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికల పోలింగ్ మంగళవారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. ఈ రెండు నియోజకవర్గాల్లో దాదాపు 79 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్ని అవాంఛనీయ సంఘటనల మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని ఎలక్షన్ అధికారులు తెలిపారు. పూర్వ మేదినీపూర్ జిల్లాలోని నందిగ్రామ్‌లో 79.39 శాతం పోలింగ్ నమోదు కాగా, ముర్షిదాబాద్‌లోని రేజినగర్‌లో సాయంత్రం 5 గంటల వరకు 78.42 శాతం ఓటింగ్ నమోదైంది. మరోవైపు తమిళనాడులోని మదురాంతకంలో 78.86 శాతం, పుదుచ్చేరిలోని తట్టంచవాడిలో 78.83 శాతం ఓటింగ్ నమోదైంది. ధారపురంలో 78.53 శాతం ఓటింగ్ నమోదు కాగా అస్సాంలోని నాగావ్ లోక్‌సభ స్థానంలో 76 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**సువేందు అధికారికి పరీక్ష**

పశ్చిమ బెంగాల్ కు బీజేపీ తొలి సీఎం అయిన సువేందు అధికారి నందిగ్రామ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో ఆ స్థానం ఖాళీ అయింది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి నందిగ్రామ్ పైనే ఉంది. ఏప్రిల్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో, అధికారి తన కంచుకోట అయిన నందిగ్రామ్‌ను నిలబెట్టుకుంటూనే, భవానిపూర్‌లో మమతా బెనర్జీని ఓడించారు. ఆ తర్వాత భవానిపూర్‌కు ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించుకోవడంతో, నందిగ్రామ్ స్థానం ఖాళీ అయి ఉప ఎన్నిక అనివార్యమైంది. సువేందు అధికారి పీఏ కుమార్తె హసిరానీ రథ్ ను బీజేపీ బరిలోకి దింపింది.

**విజయ్‌కు తొలి ఎన్నికల పరీక్ష**

మధురాంతకం, ధరాపురం ఉప ఎన్నికలు తమిళనాడు సీఎం విజయ్ కి తొలి ఎన్నికల పరీక్షగా నిలవనున్నాయి. ఏప్రిల్ అసెంబ్లీ ఎన్నికలలో గెలిచి అధికారంలోకి వచ్చిన తమిళగ వెట్రి కళగం(౧ఎఖ) పార్టీకి, సీఎం సి. జోసెఫ్ విజయ్ తొలిసారి బైపోల్స్ ఎదురుకుంటున్నారు. మధురాంతకం ఎమ్మెల్యే మరకతం కుమారవేల్ , ధరాపురం ఎమ్మెల్యే పి. సత్యభామ రాజీనామా చేయడంతో ఈ స్థానాలు ఖాళీ అయ్యాయి. వీరిద్దరూ ఆ తర్వాత ౧ఎఖలో చేరి ఉప ఎన్నికల్లో అధికార పార్టీ తరపున అభ్యర్థులుగా బరిలోకి దిగారు. ఇదిలా ఉంటే మధురాంతకం నియోజకవర్గం నుంచి27 మంది అభ్యర్థులు, ధరాపురం నుంచి30 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు.

## రెవెన్యూ సిబ్బంది మౌనం ఎందుకు?

**అరకులోయ పెన్ పవర్ అక్టోబర్ 6** :అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వేలి మండలం అరకులోయలోని మహాత్మా గాంధీ పార్క్ పరిసరాల్లో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గాంధీ పార్క్‌కు ఆనుకుని ఉన్న ప్రభుత్వ ఐటీడీఏ షాపింగ్ మాల్ గోడను ఆనుకుని నిర్మాణాలు చేపట్టినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అదేవిధంగా ప్రభుత్వ శాఖకు చెందిన శాఖ గ్రంథాలయం ప్రహరీ గోడను ఆనుకుని కూడా నిర్మాణ పనులు జరుగుతున్నాయని స్థానిక గిరిజనులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన రెవెన్యూ సిబ్బంది అక్రమ నిర్మాణాలపై పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలి.గాంధీ పార్క్, ఐటీడీఏ షాపింగ్ మాల్, శాఖ గ్రంథాలయం పరిసరాల్లో జరుగుతున్న నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూముల హద్దులను



గుర్తించి, అక్రమ నిర్మాణాలు నిజమైతే తక్షణమే చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పారిశ్రామిక ప్రాంతంలో ఆశా వర్కర్స్ డే



**గాజువాక :పెన్ పవర్ ,అక్టోబర్ 06** ఏపీ రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్ డే సందర్భంగా విశాఖ జిల్లాలో ఉన్న వివిధ మండలాల నుండి జిల్లా మొత్తంలో పనిచేస్తున్న ఆశా వర్కర్స్ అందరూ ఆశా వర్కర్స్ డే సందర్భంగా వారి యొక్క డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని గాజువాక ఎమ్మెల్యే రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసుని కలిసి . ఆశ వర్కర్స్ డిమాండ్లను రాష్ట్ర ఆశా వర్కర్స్ సిఐటియు అధ్యక్షురాలు రమణ కుమారి, ప్రధాన కార్యదర్శి కే ధనలక్ష్మి ఆధ్వర్యంలో వారి డిమాండ్లను వినతిపత్రంగా అందజేశారు. డిమాండ్ లో ప్రధానంగా ఆశా వర్కర్ జీతాలు వెంటనే 26,000 చేయాలని గతంలో ప్రభుత్వం గతంలో ప్రభుత్వం ప్రభుత్వం వచ్చిన వెంటనే మీకు జీతాలు పెంచుతామని హామీ ఇచ్చారని వారు అన్నారు. వారిని పేర్మినెంట్ చేయాలని కరోనా టైంలో ప్రాణాలకు తెగించి ఎన్నో సేవలు అందించామని ప్రపంచ సర్వే సంస్థలు తమను గుర్తించాయని కానీ ప్రభుత్వం మాత్రం మా జీతాల గురించి ఆలోచించలేదని పలువురు వాపోయారు. హెల్త్ సెంటర్ కి వెళ్ళిన ప్రతిసారి కూడా టీఏడీఏలు ఇవ్వాలని ప్రతి ఆశ వర్కర్ 10 లక్షలు ఇన్సూరెన్స్ కల్పించాలని కల్పించాలని సరి అయిన యూనిఫామ్, మొబైల్ సౌకర్యం ఖాళీగా ఉన్న ఆశ వర్కర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆశ వర్కర్లకు పని ఒత్తిడి తగ్గించాలని పనులు డిమాండ్లతో కూడిన వెనుక పత్రాన్ని అందజేశారు. 20 సంవత్సరాలుగా ఆశ వర్కర్ గా పనిచేస్తున్న వారికి ఏ అనారోగ్యం వచ్చిన అంగన్వాడీలకు అమలవుతున్న ప్రతి సౌకర్యాన్ని కూడా ఆశ వర్కర్లకు అమలు చేయాలని వారు విన్నవించుకున్నారు.

# భు,బో ఆక్రమణకు అడ్డ సూర్యతేజ నగర్ గెడ్డ-

## "భూములనే కాదు బోర్లను" కూడా ఆక్రమించే ఘనులు



**విశాఖ తూర్పు, పెన్ పవర్, అక్టోబర్ 7:** అవినీతికి నిలయంగా మారిన సూర్య తేజ నగర్.రోడ్లు, కాలువలు బోర్ వెల్స్ ఆక్రమణకు గురవుతున్నా జీవీఎంసీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.జీవీఎంసీ లెక్కల ప్రకారం సూర్య తేజ నగర్ మురికివాడ అభివృద్ధిలో భాగంగా రాజీవ్ ఆవాస్ యోజన కింద 203 ఇళ్లకు కేటాయింపులు

### నిద్రావస్థలో జీవీఎంసీ వాటర్ వర్క్స్ విభాగం

జరగగా, ప్రస్తుతం రోడ్లు, కాలువలు, అదనపు అనధికార నిర్మాణాలు, అదనపు అంతస్తులతో కలిపి 250కి పైగా నిర్మాణాలు వెలిశాయి.పార్టీలు మారినా, అధికారులు మారినా వారి తీరు మారడం లేదని, అనధికార నిర్మాణాలకు వత్తాసు పలుకుతూ ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ సూర్య తేజ నగర్ పెద్దలు పబ్బం గడుపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.203 ఇళ్లకు అత్యాధునిక వసతులు కల్పిస్తూ రోడ్లు, కాలువలను అనుసంధానం చేస్తూ అత్యవసర సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరిగినా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా పట్టణ ప్రణాళిక విభాగం చేపట్టిన ప్రణాళికను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇదేమీ పట్టనట్లు పట్టణ ప్రణాళిక విభాగం ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ చూసీ చూడనట్లు వ్యవహరించడాన్ని ప్రజలు తప్పుపడుతున్నారు.గతంలో ముంపుకు గురైన ప్రాంతంలో పక్కా ప్రణాళికతో రిటైనింగ్ వాల్ నిర్మించి రక్షణ కల్పించిన దానిని కూడా ఆక్రమించి ఇళ్లు నిర్మించుకున్న ఘనులపై చర్యలు చేపట్టకపోవడం, ప్రతి నిర్మాణదారునికి ఒక రాజకీయ నాయకుడి అండ ఉండటంతో వారి ఆగడాలు



రోజురోజుకూ శృతి మించుతున్నాయి.ఇప్పటికైనా అధికారులు సూర్య తేజ నగర్ లో జరుగుతున్న అనధికార అక్రమ కట్టడాలపై, బోర్ వెల్స్ ను సొంతానికి వాడుకుంటున్న వారిపై చర్యలు చేపట్టి ప్రజాధనాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఐదేళ్లుగా నిరుపయోగంగా ట్రైబల్ వెల్ఫేర్ భవనం

- **రూ.50 లక్షల ప్రజాధనం వినియోగంపై ప్రశ్నలు..**
- **భవనాన్ని అందుబాటులోకి తేవాలని డిమాండ్**

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో సుమారు రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన ట్రైబల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయ భవనం ఐదేళ్లుగా వినియోగంలోకి రాకపోవడంపై ప్రజల్లో చర్చ జరుగుతోంది. ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనాన్ని ఇంతకాలం ఖాళీగా ఉంచడం వల్ల ప్రజాధనం సద్వినియోగం కాలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ అంశంపై దామనపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాధికారి కె. రామకృష్ణ మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లో అనేక ప్రభుత్వ పాఠశాలలకు అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు వంటి మౌలిక వసతులు అవసరంగా ఉన్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో లక్షల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయ భవనం వినియోగంలోకి రాకపోవడం సరికాదన్నారు.మండలంలోని అనేక గ్రామాలకు రహదారి సౌకర్యాలు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు సంబంధించిన భవనాలు, ఇతర నిర్మాణాలను పూర్తిచేసి ప్రజలకు, శాఖకు



ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ఈ భవనాన్ని ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోందని, అయితే నిర్మించిన కార్యాలయాన్ని సంబంధిత శాఖ అవసరాలకు వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. భవన నిర్మాణం, పెండింగ్ పనులు, బిల్లుల చెల్లింపులు తదితర అంశాలను సంబంధిత ఉన్నతాధికారులు పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ నిధులతో చేపడుతున్న నిర్మాణ పనులు సకాలంలో పూర్తై ప్రజలకు ఉపయోగపడేలా పర్యవేక్షణ పెంచాలని ఆయన కోరారు.

# సూర్యతేజనగర్‌లో ఇంటి పన్ను మేళా




**విశాఖ తూర్పు,పెన్ పవర్, అక్టోబర్ 6:** జీవీఎంసీ జోన్-3 ఆధ్వర్యంలో 15వ వార్డు సూర్యతేజనగర్‌లో సోమవారం ఇంటి పన్ను మేళా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో రే పథకం కింద జీవీఎంసీ ద్వారా గృహ నిర్మాణం జరిగిన ఏకైక కాలనీ ఇదేనని, దీనిని మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, అవినీతికి తావు లేకుండా కాలనీలోనే మేళా ఏర్పాటు చేశామని, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి జీవో నం.30 ద్వారా త్వరలో పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.
జోనల్ కమిషనర్ శివప్రసాద్ మాట్లాడుతూ అవసరమైన పత్రాలు ఇస్తే రెండు రోజుల్లో పన్ను వేసి పాస్‌బుక్ ఇస్తామని, దీనికి ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు, గతంలో భారీ వర్షాలకు వరద నీటికి ముంపునాకు గురైన ఈ కాలనీ, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఉమ్మడి రాష్ట్రాలలో మురికివాడలలో అభివృద్ధి పరిచే క్రమంలో భాగంగా రాజీవ్ ఆవాస్ యోజన పథకాన్ని ప్రారంభించడం జరిగిందని,ఆదర్శ గ్రామంగా సూర్య తేజ నగర్ నిలిచిందని, ప్రజలకు మౌని కమ్స్ వసతులు కల్పించడంలో భాగంగా ఇంటి పనులు నీటి కుళాయిలు ఇంటి పట్టాల పంపిణీ కి చర్యలు చేపట్టనున్నామని అన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ఒమ్మి అప్పలరాజు,వార్డు ఇన్‌ఛార్జి సత్యం,16వ వార్డు అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు.పోలరావు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక బలం జన బలం పార్టీ అండ ఉన్న నాయకుడు - పార్టీ ఆదేశాలకై ఎదురుచూపు

### హనుమంతుని ఆశీస్సులు అప్పన్న దయతో ప్రజా సేవకై ముందడుగు

**విశాఖ తూర్పు, పెన్ పవర్, అక్టోబర్ 7:** విశాఖ తూర్పు నియోజకవర్గం నూతన వార్డుగా ఆవిర్భవించిన 17వ వార్డు హనుమంతవాక, దీనదయాలపురం కొండ వరకు ఉన్న కొండవాలు ప్రాంతం వైసీపీకే సొంతమంటూ,కూటమి నాయకులు ఎంతమంది వచ్చినా పార్టీ అండ, ప్రజల అండదండలు "అప్పన్న దయ హనుమంతుని ఆశీస్సులతో" ఆర్థిక బలం సామాజిక బలంతో ప్రజల ముందుకు రానున్న నాయకుడు. నోటిఫికేషన్ విడుదలైన వెంటనే అధిష్టానం ఆదేశాలతో ప్రజల ముందుకు వస్తారు. కొసమెరుపు: గత జీవీఎంసీ ఎన్నికలలో వైసీపీ ఈ కొండపై జెండా ఎగురవేసి కొండ ప్రాంతం పార్టీకి కొండంత అండగా నిలిచింది.

# వైయస్సార్సీపి కి 17వ వార్డు "కొండంత అండ"




# పల్లె పండగ 3.0తో రూ.1.33 కోట్లతో అభివృద్ధి పనులు...

- **వలసంపేట,మాధవనగరం, చమ్మచింత,వెదురుపల్లిలో పలు పనులకు శంకుస్థాపనలు....**
- **గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం..**
- **పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.......**
- **తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ.....**

**నాతవరం, పెన్ పవర్ (అక్టోబర్ 06):** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరిచి, ప్రజలకు అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పల్లె పండగ 3.0 కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నాతవరం మండలంలోని వలసంపేట, మాధవనగరం, చమ్మచింత, వెదురుపల్లి గ్రామాల్లో మంగళవారం సుమారు రూ.1.33 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు.ఈ సందర్భంగా తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ మాట్లాడుతూ.. పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దసరా పండుగకు పది రోజుల ముందుగానే పల్లె పండగ 3.0 కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామాల్లో అభివృద్ధి పనులకు నాంది పలికిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకు కృతజ్ఞతలు తెలిపారు.మండలంలోని




నాలుగు పంచాయతీల పరిధిలో రూ.1.33 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, పారిశుధ్యం, మౌలిక వసతులు తదితర ప్రజావసరాలకు అనుగుణంగా పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.
నాతవరం మండలానికి ఈ ఏడాది రూ.21.74 కోట్ల మేర నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు.పల్లె పండగ 3.0 ద్వారా గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులతో స్థానికంగా మౌలిక వసతులు మెరుగుపడటంతో పాటు ప్రజలకు సౌకర్యాలు పెరగనున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రామాల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత ఆధారంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,మండల తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి,యువ నాయకులు మిడతాన వినయ్, పారుపల్లి వెంకట రమణ,చినబాబు,అప్పన విజయ్,గోవిందు,టిడిపి నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలి.

**ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి :పొద్దు బాలదేవ్**




**అరకులోయ పెన్ పవర్ అక్టోబర్ 6:**రాష్ట్రంలో పనిచేస్తున్న వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం హామీ అమలు చేస్తూ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని శాశ్వత ఉద్యోగ ప్రక్రియ పూర్తి చేసే లోపు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అరకువేలి, అనంతగిరి, డుమ్రిగూడ పరిధిలోగల వైద్య విధాన పరిషత్ కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మెకు అరకులోయ ఏరియా ఆసుపత్రిలో ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.
ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలాదేవ్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో వైద్య విధాన పరిషత్ కాంట్రాక్ట్ ఉద్యోగులు 14700 మంది రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జిల్లా, ఏరియా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్టాఫ్ నర్స్, ఫార్మ సిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్స్, బయో మెడికల్ ఇంజనీరింగ్, రేడియేటర్లు, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు గా వైద్య విధాన పరిషత్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్, నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ ద్వారా ఉద్యోగాలు పొంది పది సంవత్సరాల నుండి వైద్య సేవలు అందిస్తున్నారని. గత ప్రభుత్వం మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగ కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులరైజేషన్ చేస్తామని జీవో నెంబర్ 34,35 విడుదల చేశారని ఆదివాసి షెడ్యూల్ ప్రాంతంలో పనిచేస్తున్న మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులరైజేషన్ కోసం జీఓ నెంబర్ 68 ఉందని ఆ జీవోను కూటమి ప్రభుత్వం అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు కనీసం పట్టించుకోలేదని గత నెల రోజుల నుండి నల్ల రిబ్బన్లతో నిరసన తెలుపుతూ విధులు నిర్వహించారని అనేక సందర్భాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి సంబంధిత మంత్రులకు ఉన్నత అధికారులకు వినతి పత్రాలు విజ్ఞాపనాలు సమర్పించారని అయినప్పటికీ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదని మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు ఆదివాసీ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ పోరాటంలో భాగస్వామ్యం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకపోతే జరిగే పోరాటానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల జేఏసీ నాయకులు రాంబాబు, ఉమాదేవి, సావిత్రి, సుబ్బలక్ష్మి, సోమేశ్ కుమార్, సింహాచలం, ఉష, బుజ్జి, రోజారాణి, జ్యోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి విరమణ అనంతరం ప్రత్యక్ష రాజకీయాల్లోకి అంబటి రాము



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 6 :**తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుంచి పార్టీ పట్ల అభిమానం, సానుభూతితో కొనసాగుతున్న కొయ్యూరు మండల కేంద్రానికి చెందిన అంబటి రాము ఉపాధ్యాయ వృత్తి నుంచి పదవీ విరమణ అనంతరం ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకొని అంబటి రాము పార్టీలో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అంబటి రాము మాట్లాడుతూ... “తెలుగుదేశం పార్టీ అంటే నాకు మొదటి నుంచి ఎంతో అభిమానం. పార్టీ ఆవిర్భావం నాటి నుంచి పార్టీ పట్ల సానుభూతితో కొనసాగుతున్నాను. ఉపాధ్యాయ వృత్తి నుంచి పదవీ విరమణ పొందిన అనంతరం ఇకపై పూర్తి సమయాన్ని పార్టీ కార్యక్రమాలకు కేటాయించి, పార్టీ కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నాను” అని తెలిపారు. అదేవిధంగా దివంగత మాజీ శాసనసభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ తో తనకు ఉన్న పరిచయాలను, ఆయనతో కలిసి గడిపిన సందర్భాలను, అప్పటి మధురమైన జ్ఞాపకాలను ఈ సందర్భంగా అంబటి రాము గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీతో తనకు ఉన్న అనుబంధంలో అప్పటి పరిచయాలు, నాయకులతో ఉన్న అనుభవాలు ఎప్పటికీ గుర్తుండిపోయే విషయాలని పేర్కొన్నారు. ఎం.వి.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం తనకు సంతోషంగా ఉందని, పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండాలని భావిస్తున్నట్లు రాము తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ప్రసాద్ నాయకత్వంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కలిసి పనిచేసి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని అంబటి రాము పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను బలోపేతం చేస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాకూరు చంద్రావు మాజీ ఎంపీపీ గొలి సింగిసత్యనారాయణ మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ చిట్టిబాబు బీమరాజు, టిడిపి సీనియర్ నేత అనిశెట్టి చిరంజీవి, రామూర్తి, ఖాన్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## “మూలపేట”లో ఘనంగా వైసిపిఐడీ కార్డుల పంపిణీ...!



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్6:** మండలం లోని మూలపేట పంచాయితీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైయస్సార్ సిపి) ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పార్టీ గుర్తింపు కార్డుల (ఐడి కార్డు లు) పంపిణీ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిడిజన అప్పారావు గారు ముఖ్య అతిథిగా హాజరై, మూల పేట పంచాయితీ మాజీ సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి కార్యకర్తలకు ఐడీ కార్డులను అందజేశారు.
ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బిడిజన అప్పారావు, మాజీ సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ...పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్సీపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ గుర్తింపు కార్డులు కేవలం పార్టీ సభ్యత్వమే మాత్రమే కాకుండా, కార్యకర్తలపై పార్టీకి ఉన్న నమ్మకానికి ప్రతీక అని, అందరూ సమిష్టిగా పనిచేసి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పంపిణీ కార్యక్రమంలో కొయ్యూరు మాజీ జడ్పీటిసి వార నూకరాజు (లేటు)సతిమణి గంగమ్మ, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ పొట్టిక పోతురాజు, రాష్ట్ర ఆర్టీఐ విభాగం సభ్యులు నీలపు సూరిబాబు, మండల పార్టీ కార్యదర్శి పెట్ల గాంధీ, వార నూకరాజు (పండు), పెసా మండల అధ్యక్షులు దేపురి రాజు, మాజీ వైస్ ప్రెసిడెంట్ దుంపా రాజు, మాజీ సర్పంచ్ లు పొట్టిక బావని, రావుల వెంకటలక్ష్మి, మాజీ ఎంపీటీసీ బిత్తరి కళ్యాణం , జాగ్గరావు, నూకరాజు ,విరబాబు మెస్టారు రిటైర్డ్, ఉల్లి రాంమూర్తి, బుక్క చంటి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.
వీరితో పాటు స్థానిక పంచాయతీల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, పంచాయితీ విభాగాల నాయుకులు, జేసీఎస్ కన్వీనర్లు, సీనియర్ నాయకులు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బిన్--బ్యాగ్ విధానంపై ఇంటింటా అవగాహన




**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 6:** పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిన్--బ్యాగ్ విధానంపై లక్కవరపుపేట గ్రామ పంచాయతీలో ఇంటింటా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో (పిఆర్ ) ఎం .వి . రవికాంత్ ఆధ్వర్యంలో గ్రామంలోని కుటుంబాలను సందర్శించి బిన్--బ్యాగ్ విధానం అమలు, చెత్తను తడి--పొడి చెత్తగా వేరు చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి వద్దనే చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి వై. శ్రీను, సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రలు పాల్గొని ప్రజలకు బిన్--బ్యాగ్ విధానం ప్రాధాన్యతను వివరించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు ప్రతి కుటుంబం సహకరించాలని అధికారులు కోరారు.

## టిక్కబాయి ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీచేసిన ప్రభుత్వ విప్.

**విద్యార్థుల విద్యా ప్రమాణాలపై ఎమ్మెల్యే ఆరా**



**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 06 పెన్ పవర్.** మండలంలో టిక్కబాయి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మంగళవారం నాడు ఆకస్మికంగా పరిశీలించారు. పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులు చదువుతున్న తీరును, పాఠ్యాంశాలపై వారి అవగాహనను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, పాఠశాలలోని సౌకర్యాలపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, విద్యా సౌకర్యాలపై కూడా పరిశీలన చేసి, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పద్మనాభంలో ఘనంగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



*రైతులకు భూ హక్కుల పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు*

**పెన్ పవర్ న్యూస్ -- పద్మనాభం** పద్మనాభం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. మండలంలోని కొవ్వాడ, గంధవరం, అనంతవరం గ్రామాలకు చెందిన రైతులకు పెద్ద సంఖ్యలో పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. గంధవరం గ్రామానికి 1,461, అనంతవరం గ్రామానికి 1,119, కొవ్వాడ గ్రామానికి 672 పాస్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. రైతులకు భూమికి సంబంధించిన హక్కులు, రికార్డులు సక్రమంగా ఉండేందుకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అధికారులు తెలిపారు. పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల తహసీల్దార్ దాడిశెట్టి శైలజ, పద్మనాభం సీఐ ఎం. చంద్రమౌళి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి. శ్యామల, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వెస్ట్‌జోన్‌లో ఖాళీ దుకాణాలకు బహిరంగ వేలం



**విశాఖ , పెన్ పవర్ అక్టోబర్ 6:** జీవీఎంసీ వెస్ట్‌జోన్ పరిధిలోని ఖాళీ దుకాణా లు, రోడ్డు పక్కన మార్కెట్‌ను గుత్తకు ఇచ్చేం దుకు అక్టోబర్ 9న బహిరంగ వేలం నిర్వహిం చనున్నట్లు వెస్ట్‌జోన్ జోనల్ కమిషనర్ బి. హే మావతి తెలిపారు. గౌరీనగర్, ఎన్ఏడీ జంక్షన్ లోని జీవీఎంసీ వెస్ట్‌జోన్ జోనల్ కార్యాలయం లో ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించను న్నట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వార్డు నెం.60 పరిధిలోని గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్‌లోని దుకాణాలు నెం. 8, 16, 23, 24, 25, 39, 41, 46, 47, 48, 56, 57తో పాటు ప్రకాశ్‌నగర్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని దుకాణం నెం.05ను మూడు సంవత్సరాల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు వేలం నిర్వహిం చనున్నారు. అదేవిధంగా గుల్లలపాలెం రోడ్డు పక్కన ఉన్న మార్కెట్ హాకర్ మండలం ను ఏడాది కాలపరిమితికి గుత్తకు ఇచ్చేందుకు బహి రంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు.
ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు వేలంలో పాల్గొ నవచ్చని జోనల్ కమిషనర్ పేర్కొన్నారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం పని దినాల్లో గౌరీనగర్, ఎన్ఏడీ జంక్షన్‌లోని జీవీఎంసీ వెస్ట్‌జోన్ కార్యాలయంలో సంబంధిత పర్యవేక్షకులను సంప్రదించాలని ఆమె సూచించారు.

## పోషణతోనే పసిబిడ్డల ఆరోగ్య భవిష్యత్!



**ఘనంగా పోషణ మహా--అంగన్వాడీ ఉత్సవాలు**

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 6**:గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండల స్థాయి పోషణ మహా--అంగన్వాడీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో బి.హెచ్.వి. రమణబాబు, తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం, సమతుల్య ఆహారం, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, చిన్నారుల ఆరోగ్యాభివృద్ధిలో పోషకాహారం ప్రాధాన్యత, తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఉత్తమ సేవలు అందిస్తూ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఉత్తమ అంగన్వాడీ కార్యకర్తలను ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. వారి సేవలను అధికారులు ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు డి. వలసమ్మ, డి. మోహిని, ఎల్ఎస్ మాలతి దేవి, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

**ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి**



**గరుగుబిల్లి అక్టోబర్ 06 పెన్ పవర్.**పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర గ్రామంలో మంగళవారం నాడు నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్,గ్రామ ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గ్రామస్థులు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, అందుబాటులోనే ప్రాథమిక వైద్య సేవలు పొందేలా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్,విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలు ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య మౌలిక వసతుల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మరడాన నారాయణ స్వామి,రాష్ట్ర కొప్పుల వెలమ డైరెక్టర్ అక్కేన మధుసూదన్ రావు,తవిటినాయుడు,సత్యనారాయణ,సుమన్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ యాగం

**వరుణ యాగంలో ఎం.పీ శ్రీభరత్, ఎమ్మెల్యే గణబాబు**



**ములగాడ, పెన్ పవర్, అక్టోబర్ 06 :** విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని జంక్ ఏరియాలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవా రం వరుణ యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం ఎంపీ ఎం. శ్రీభరత్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు గణబాబు ముఖ్య అతిథులుగా హా జరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఎంపీ, ఎ మ్మెల్యేలకు ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్య లు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికా రు. అనంతరం ఆలయంలో శాస్త్రోక్తంగా నిర్వ హించిన వరుణ యాగంలో వారు పాల్గొని ప్రత్యే క పూజలు నిర్వహించారు. యాగం ముగింపు సందర్భంగా పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ. భరత్, ఎమ్మెల్యే గణ బాబు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు తొలగిపోయి రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి జలాశయాలు నిండాలని, రైతాంగం సుభి క్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతో షాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రకృతి అనుకూలంగా ఉండి రాష్ట్రంలో సమృ ద్ధిగా వర్షాలు కురవాలనే సదుద్దేశంతో వరుణ యాగాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రజ లపై భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పశ్చిమలో అభివృద్ధి పరుగులు రూ.2.37 కోట్ల పనులు ప్రారంభం





**పలు వార్డుల్లో సామాజిక భవనాలు, మౌలిక వసతుల ప్రారంభం**

**విశాఖ, పెన్ పవర్, అక్టోబర్ 06 :**విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ పరిధిలో సుమారు రూ.2.37 కోట్లతో పూర్తిచేసిన పలు అభివృద్ధి పనులను మంగళవారం విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్, ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు గణబాబు ప్రారంభించారు. వివిధ వార్డుల్లో నిర్మించిన సామాజిక భవనాలు, మౌలి క వసతుల పనులను ప్రజలకు అందుబాటు లోకి తీసుకువచ్చారు.63వ వార్డు క్రాంతినగర్ డబుల్ ట్యాంక్ ప్రాంతంలో జి.వి.ఎం.సి సాధా రణ నిధులు రూ.95 లక్షలతో నిర్మించిన నూత న సామాజిక భవనాన్ని ప్రారంభించారు. 61వ వార్డులోని మరిడిమాంబ కళ్యాణ మండపం వద్ద రూ.48.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన జి1 సామాజిక భవనాన్ని, అదే వా ర్డులోని ఇందిరానగర్--2 ప్రాంతంలో రూ.43.60 లక్షలతో నిర్మించిన మరో సామాజిక భవనాన్ని ప్రారంభించారు.అలాగే 60వ వార్డు బర్మా కా లనీలో రూ.42 లక్షల జి.వి.ఎం.సి సాధారణ నిధులతో నిర్మించిన సామాజిక భవనం మొదటి అంతస్తును ప్రారంభించారు. 57వ వార్డు సిద్ధార్థనగర్‌లో సమగ్ర శిక్ష--విద్యాశాఖ పరిధిలో ఎంపీ లాడ్స్ నిధులు రూ.8 లక్షలతో చేపట్టిన అంగన్ వాడీ భవనం, మరుగుదొడ్లు, స్టాఫ్ రూమ్ ఆధు నీకరణ, నవీకరణ పనులను కూడా ప్రారంభించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వార్డుల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కమ్యూనిటీ హాళ్లు, సామాజిక భవనాల నిర్మా ణంతో స్థానిక ప్రజలకు మరింత మెరుగైన సౌక ర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, జి. వి.ఎం.సి అధికారులు, కూటమి నాయకులు, కా ర్యకర్తలు, ఆయా వార్డుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెబ్‌ల్యాండ్‌లో భూమి పట్టాలు నమోదు చేయాలి



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్:** జీకే వీధి పంచాయతీ పరిధిలోని గొందిపల్లి గ్రామ భూమి పట్టాలను వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులు తహసీల్దార్ హెచ్. అన్నాజీరావుకు వినతిపత్రం సమర్పించారు.భూమి పట్టాలు వెబ్‌ల్యాండ్‌లో నమోదు కాక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కొత్తూరు సన్యాసమ్మ, దేశగిరి సుభద్ర, ముక్కలి కళ్యాణి, రామకృష్ణ, పొట్టి పడాల్, భూపతితో పాటు గ్రామ మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో గెలుపొందేలా కృషి చేయాలి.

**రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైరిచర్ల వీరేంద్ర దేవ్.**



**కురుపాం అక్టోబర్ 06 పెన్ పవర్.** కురుపాం మండలం, నీలకంఠాపురం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు కలిశెట్టి కొండయ్య ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య వబ్బంగి,వూసకొండ,నీలకంఠాపురం,ఆయా గ్రామాలలో తెలుగు దేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలుతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ మాట్లాడుతూ,రానున్న ఎన్నికల్లో అందరూ కలిసి పనిచేసి మండలం లోనున్న 23 పంచాయతీలో 14 ఎంపీటీసీ స్థానాలను గెల్చుకునేలా కృషి చేయాలని,చంద్రబాబు నాయుడు గారు ఆదేశాల మేరకు కూటమి నాయకులమంతా కలిసి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కలిసేటీ కొండయ్య,కోలా రంజిత్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో అభివృద్ధి దిశగా తారు రోడ్ల శంకుస్థాపన.



- ముమ్మరంగా బీటీ రోడ్లు శంకుస్థాపన చేస్తున్న కూటమి నాయకులు
- ఇంచార్జ్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సియ్యారి.దోన్ను దొర

**హుకుంపేట పెన్ పవర్ అక్టోబర్ 5:**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం పాతకోట పంచాయతీ ప్రధాన రోడ్డు నుంచి పెట్టుగోడలు, ఎగరుడి గ్రామాలకు సుమారుగా 4.67కోట్ల రూపాయలు వ్యయంతో పీఎం జన్మన్ కేంద్ర నిధులతో మంజూరు కావడంతో ఈరోజు కూటమి నాయకులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.

ముఖ్యఅతిధులుగా తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జ్ మరియు ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్ డా సియారి దొన్నుదొర పాల్గొన్నారు.దొన్ను దొర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నామని, ఇప్పటికే అనేక రోడ్లు పూర్తి చేసి నిన్నటి రోజున జాతికి అంకితం చేయడం జరిగిందని అని అన్నారు.జనసేన పార్టీ హుకుంపేట మండల అధ్యక్షులు ఎం ఎం సి డైరెక్టర్ కోటేశ్వరరావు పడాల్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శతక బొంజుబాబు, బీజేపీ మండల అధ్యక్షులు శాంబే బాలకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ధోన్ను దొర మాట్లాడుతూ, మారుమూల గిరిజన గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడం ద్వారా ప్రజల రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. రహదారుల అభివృద్ధితో విద్యార్థులకు విద్యా సంస్థలకు వెళ్లేందుకు, రైతులకు వ్యవసాయ ఉత్పత్తులను తరలించేందుకు, అత్యవసర సమయాల్లో వైద్య సేవలు పొందేందుకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ రహదారి పనులను ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పి ఎం – జన్మన్.) నిధులతో చేపడుతున్నారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడంలో ఈ రహదారి నిర్మాణాలు కీలకంగా నిలుస్తాయని నాయకులు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, టిడిపి ఉపాధ్యక్షులు లకే. నాగేశ్వరరావు, హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి బోడ్డ.శ్యామ్, కూటమి నాయకులు పాడి బాలన్న, పాడి. అచ్చులమ్మ,పల్టాసింగి .

కామేష్ సోమేలి. లక్ష్మయ్య, కొర్ర. సంతోష్ కుమార్, కుడేలి నూకరాజు, అరకు అసెంబ్లీ ఐటిడిపి అధ్యక్షులు జన్ని. వెంకటరమణ,సాంబె.బాబురావు, కొర్ర వాసుదేవ్, సిర్గం.సూర్యకాంతం సాగరి.సత్యావతి, సూర్యకాంతం,తామర్ల సుబ్బారావు, ఏడ చిట్టిబాబు, చప్పాలి.శంకరరావు పలాసీ.అప్పారావు, కొర్ర.నర్సింగరావు పాడి సుమన్ వంతల.కోటేశ్వరరావు సమ్మారెడ్డి కొండలరావు, గడుతూరి. బాలచంద్రుడు, కిముడు.సుధాకర్. బోయిని చిన్నయ్య,కొంతిలి రాంబాబు,జనసేన పార్టీ కార్యదర్శి శరభ ప్రసాద్ , జన్ని లింగన్న సంయుక్త కార్యదర్శి,మజ్జి రామకృష్ణ , సంతోష్, పెనుమల రామలింగం ,మాజీ జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ సేవలకు గుర్తింపు.,కార్యకర్తలకు ఘన సన్మానం

**సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు**



**ములగాడ, పెన్ పవర్ అక్టోబర్ 06 :**భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినో త్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహి స్తున్న సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలను సత్కరించడంతో పా టు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.బీజేపీ జిల్లా అధ్యక్షులు పరశురామరాజు ఆదే శాల మేరకు పారిశ్రామిక ప్రాంతంలోని ఏడు వార్డులకు సంబంధించి ములగాడ మండలం లోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ములగాడ, శ్రీహరిపురం, మల్కాపు రం మండలాల పరిధిలోని 36 అంగన్వాడీ కేం ద్రాలకు చెందిన కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.శ్రీహరిపురం మండల మహిళా అధ్యక్షురాలు కరకవలస గౌతమి సంతోష్ ఆధ్వర్యంలో ము లగాడ మండల బీజేపీ అధ్యక్షులు లక్కరాజు రామకృష్ణ పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశాఖపట్నం జిల్లా ఇన్‌చార్జి రెడ్డి పావని, మహిళా మోర్చా అధ్యక్షురాలు నాదెళ్ల జ్యోతి, సీనియర్ నాయకులు గజపతిరా వు, పార్వతీపురం మన్యం జిల్లా ఇన్‌చార్జి పొలి మేర శ్రీనివాసరావు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ములకలపల్లి ప్రకాష్, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త అంగ ప్రశాంతి, జనసేన నాయ కులు మోజ్జోడ చంద్రమౌళి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అంగన్వాడీ కార్య కర్తలను ఘనంగా సన్మానించి శాలువాలు కప్పి, పండ్లు, చీరలను అందజేశారు. అదేవిధంగా 10 మంది చిన్నారులకు వారి తల్లులతో కలిసి అన్నప్రాశన కార్యక్రమం, గర్భి ణులకు శ్రీమం తం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి రెడ్డి పావని మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, మ హిళలకు పోషకాహారం అందిస్తున్నారని తెలి పారు. బాల్యం నుంచే పిల్లలకు అవసర మైన పోషకాహారం, మౌలిక వసతులు అందిస్తూ వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో అంగన్వాడీ కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలోని అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహా య సహకారాలు అందిస్తోందని పేర్కొన్నారు. వక్తలు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో అంగ న్వాడీ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని, చిన్నా రుల ఆరోగ్యం, పోషణ, విద్యాభివృద్ధికి అంగ న్వాడీ కార్యకర్తలు చేస్తున్న సేవలు అభినందనీ యమని అన్నారు.

ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్‌వైజర్లు మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వం కూడా తమ కోసం ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించ లేదని పేర్కొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలను గౌరవించి, వారి సేవలను గుర్తించిన కార్యక్రమ నిర్వాహకులకు, కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమాన్ని విజయ వంతం చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన కరకవలస సంతోష్ బిల్డర్ సంతోష్ ను నాయ కులు, అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేకంగా అభినందించారు.

# పీఎం జన్మన్ రోడ్ల ప్రారంభోత్సవాలకు హాజరు కావాలి

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 6:** గూడెంకొత్తవీధి మండలంలో పీఎం జన్మన్ పథకం కింద నిర్మించిన బీటీ రోడ్ల ప్రారంభోత్సవాలకు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా సేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్టోబర్ 7న నిర్వహించనున్న సేవా సంకల్ప అభియాన్--శ్రవణజ్యోతి యాత్ర'లో భాగంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ టి. నిశాంతి సూచనలు మేరకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.వంచుల పంచాయతీ ఎల్లవరం, గాలికొండ పంచాయతీ ఎర్రగడ్డ గ్రామాల్లోని పీఎం జన్మన్ బీటీ రోడ్లను బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, ప్రజలు పాల్గొనాలని కొండలరావు కోరారు.ఎల్లవరం, ఎర్రగడ్డ కార్యక్రమాలకు వెళ్లే నాయకులు పరస్పరం సమన్వయం చేసుకుని ఆయా ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాలకు హాజరుకావాలని ఆయన సూచించారు.






## బిన్--బ్యాగ్‌పై ప్రజలకు చైతన్యం.. ఇంటింటా అవగాహన

బిన్--బ్యాగ్ విధానంపై ఇంటింటా అవగాహన



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 6:** గూడెంకొత్తవీధి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్‌వీ నగర్, గూడెంకొత్తవీధి ప్రాంతాల్లో బిన్--బ్యాగ్ విధానంపై ప్రజలకు ఇంటింటా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని ప్రజలకు సూచించారు. తడి చెత్తను క్లాప్ మిత్రలకు అందజేయాలని, పొడి చెత్తను స్వచ్ఛ రథానికి అందించి విక్రయించుకోవచ్చని వివరించారు. ఇంటి వద్దనే చెత్తను వేరు చేయడం ద్వారా పారిశుధ్య నిర్వహణ మెరుగుపడటంతో పాటు గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవచ్చని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.హెచ్.వి. రమణబాబు, పంచాయతీ కార్యదర్శి పాల్, స్వచ్ఛ రథం ఆపరేటర్ రీమల పాల్, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు. ఇంటింటా పర్యటిస్తూ బిన్--బ్యాగ్ విధానం అమలుపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఆపదలో ఆపద్బాంధవుడిగా వాసుపల్లి

- రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తికి పరామర్శ.. రూ.15 వేల ఆర్థిక సాయం



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, అక్టోబర్ 07 :**రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కేజీహె చ్‌లో చికిత్స పొందుతున్న అనసూరి సురేష్‌కు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అండగా నిలిచారు. వైద్య ఖర్చుల కో సం సురేష్ తల్లిదండ్రులకు రూ.15 వేల ఆర్థిక సాయం అందించారు.దక్షిణ నియోజకవర్గం పరిధిలోని 36వ వార్డు చిలకపేటకు చెందిన వాడబలిజ సామాజిక వర్గానికి చెందిన అన సూరి సురేష్ అక్టోబర్ 3న పరవాడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డా రు. ప్రస్తుతం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమంగా ఉందని స్థానిక యువత, వార్డు అధ్యక్షుడు ముజేబ్ ఖాన్ ద్వారా వాసుపల్లి గణేష్‌కుమార్‌కు సమాచారం అందింది.దీంతో వాసుపల్లి నేరుగా కేజీహెచ్‌కు వెళ్లి సురేష్‌ను పరామర్శించారు. ఆసుపత్రి సూ పరింటెండెంట్‌తో మాట్లాడి బాధితుడికి మెరు గైన వైద్యం అందించాలని కోరారు. డిప్యూటీ సూపరింటెండెంట్, ఆర్ఎంఓలను సైతం పేషెంట్ వద్దకు తీసుకెళ్లి సురేష్‌కు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అవసరమైన మెరుగైన వైద్యాన్ని అందించాలని వైద్యులను కోరారు.సురేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆ యన తల్లిదండ్రులకు రూ.15 వేల ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించారు. సురేష్ పూర్తిగా కోలుకునే వరకు అండగా ఉంటానని వాసుపల్లి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఎవరికి ఆపద వచ్చినా తన వంతు సహాయం అందించేందుకు ఎప్పుడూ ముందుంటానని తెలిపారు. సేవా కార్యక్రమాలకు కులం, మతం, వర్గం అనే భేదా లు ఉండవని, కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ సోద రుడిగా, ఆప్తుడిగా అండగా నిలుస్తానని చెప్పా రు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ముజేబ్ ఖాన్, స్థానిక నాయకులు కాసుబాబు, ఆదినా రాయణ, ఆదిలక్ష్మి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయ్ డేవిడ్ రాజు, జిల్లా జనరల్ సెక్రటరీ గనగల రామరాజు, చిలకపేట సౌత్ అంగన్వాడీ ప్రెసిడెంట్ ఆదిలక్ష్మి, 36వ వార్డు యూత్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, జిల్లా బూత్ సెక్రటరీ ధనరాజ్, స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ కాసుబాబు, బీసీ సెల్ ప్రెసిడెంట్ అప్పారావు, 36వ వార్డు జనరల్ సెక్రటరీ సత్య, దక్షిణ నియోజకవర్గ కాళింగ వైశ్య అధ్యక్షుడు రమణ, 36వ వార్డు జనరల్ సెక్రటరీ వెంకటి, వార్డు ఉపాధ్యక్షుడు తిత్తికృష్ణ, 36వ వార్డు మైనార్టీ ప్రెసిడెంట్ కమల్, జిల్లా మైనార్టీ సెక్రటరీ ఇబ్రహీం, 36వ వార్డు సీనియర్ నాయకురాలు దేవి, 36వ వార్డు సచివాలయం అధ్యక్షుడు రవి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడవితల్లి బాటకు నిధుల జల్లు!

- పల్లె పండుగ, అడవితల్లి బాటకు రూ.2,500 కోట్లు
- గిరిజన ప్రాంత అభివృద్ధికి చరిత్రలోనే తొలిసారి భారీగా నిధులు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు, పెన్ పవర్,అక్టోబర్ 6:**గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పల్లె పండుగ, అడవితల్లి బాట కార్యక్రమాల ద్వారా రూ.2,500 కోట్ల నిధులు మంజూరు చేసిందని ఆంధ్రప్రదేశ్ జానపద కళలు--సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డా. వంపూరు గంగులయ్య అన్నారు.పాడేరు మండలం కుజ్జెలి గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమంలో రైతులకు రాజముద్రలతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 11 మండలాల అభివృద్ధికి రూ.2,500 కోట్లు కేటాయించడం గిరిజన ప్రాంత చరిత్రలోనే ఒక ముఖ్యమైన పరిణామమని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓట్ల రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని గంగులయ్య అన్నారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గిరిజన చట్టాల అమలుపై నిర్లక్ష్యం జరిగిందని ఆయన ఆరోపించారు. ఎస్టీ కమిషన్‌లో కీలక పదవుల్లో ఉన్నవారు అప్పట్లో గిరిజనుల హక్కుల విషయంలో స్పందించలేదని విమర్శించారు.కూటమి ప్రభుత్వం పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని గంగులయ్య తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన సమాధానం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సీదరి రామమూర్తి, పాడేరు ఏఎంసీ డైరెక్టర్ వంపూరు రమేష్, పాడేరు పట్టణ అధ్యక్షుడు మజ్జి నగేష్ కుమార్, ఊలం ఈశ్వరరావు, కుంచె ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ కార్యదర్శి, మాజీ సర్పంచ్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 0.13 నుంచి 91.17 ఎంఎంటీలకు.. విశాఖ పోర్టు అప్రతిహత ప్రస్థానం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 06 :**తొమ్మిది దశాబ్దాలకు పైగా సముద్ర వాణిజ్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న విశాఖపట్నం పోర్టు 93వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపు కుంటోంది. 1933 అక్టోబర్ 7న 'ఎస్.ఎస్. జ లదుర్గ' నౌక రాకతో సముద్ర రాకపోకలకు అం దుబాటులోకి వచ్చిన పోర్టును అదే ఏడాది డిసెంబర్ 19న అప్పటి వైస్రాయ్ లార్డ్ విల్లింగ్డన్ అధికారికంగా ప్రారంభించారు. 1933-34లో కేవలం 0.13 మిలియన్ టన్నుల ఎంఎంటీ కార్గోను నిర్వహించిన పోర్టు, 2025-26లో రికార్డు స్థాయిలో 91.17 ఎంఎంటీ కార్గోను హ్యాండిల్ చేసింది. 2024-25లో నమోదైన 82.62 ఎంఎంటీలతో పోలిస్తే ఇది గణనీయమై న వృద్ధి. 2000-01 నుంచి 2004-05 వరకు వరుసగా ఐదేళ్లు దేశంలోని ప్రధాన పోర్టుల్లో కార్గో హ్యాండ్లింగ్‌లో మొదటి స్థానంలో నిలిచిన విశాఖ పోర్టు, 50 ఎంఎంటీల మైలురాయిని దాటిన తొలి భారతీయ ప్రధాన పోర్టుగా గుర్తింపు పొందింది. 2026 ఏప్రిల్--సెప్టెంబర్ మ ధ్య 46.14 ఎంఎంటీల కార్గోను నిర్వహించింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన 43.09 ఎంఎంటీలతో పోలిస్తే 7 శాతం వృద్ధి సాధించిం ది. నౌకల సగటు నిరీక్షణ సమయం కూడా 0.71 గంటల నుంచి 0.45 గంటలకు తగ్గింది.

**ఆధునిక మౌలిక వసతులు**

పెద్ద సామర్థ్యం కలిగిన నౌకలను నిర్వహించే సదుపాయాలతో పాటు 16 మీటర్ల డ్రాఫ్ట్ కలిగిన కంటైనర్ టెర్మినల్, అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్, ఎస్పీఎం వంటి ఆధునిక సదుపాయా లు పోర్టులో ఉన్నాయి. సుమారు రూ.615 కోట్ల విలువైన వివిధ మౌలిక వసతుల ప్రాజెక్టులు ప్రస్తుతం అమలులో ఉన్నాయి. బెర్త్‌ల మెకానై జేషన్, రైల్వే మౌలిక వసతులు, అంతర్గత ఫ్లై ఓవర్లు, డ్రెడ్జింగ్ వంటి పనులు కొనసాగుతున్నా యి.

**స్మార్ట్ పోర్టుగా రూపాంతరం**

డిజిటల్ సాంకేతికతకు పెద్దపీట వేస్తూ ఆర్ఎఫ్ ఐడీ ఆధారిత ఆటోమేటెడ్ గేట్ మేనేజ్‌మెంట్, ఏఎన్‌పీఆర్, ఫేషియల్ రికగ్నిషన్, ఐ-పోర్ట్‌మ్యా న్ పోర్ట్ ఆపరేషన్ సిస్టమ్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సిస్టమ్‌లను పోర్టు అభివృద్ధి చేస్తోంది.

హరిత ఇంధనంలో భాగంగా ప్రస్తుతం ఉన్న 10 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్‌ను 30 మెగా వాట్లకు విస్తరించేందుకు చర్యలు చేపట్టింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సీవేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ సామర్థ్యాన్ని 10 ఎంఎల్‌డీ నుంచి 15 ఎంఎల్‌డీకి పెంచుతోంది. పోర్టు పరిధిలో సు మారు 1,070 ఎకరాల్లో పచ్చదనం కొనసాగు తోంది.

**రూ.7.24 కోట్లతో 31 సీఎస్ఆర్ ప్రాజెక్టులు**

సామాజిక బాధ్యతలో భాగంగా విశాఖపట్నం పోర్టు అథారిటీ రూ.724.17 లక్షల విలువైన 31 సీఎస్ఆర్ ప్రాజెక్టులను మంజూరు చేసింది. ఆరోగ్య రంగానికి అత్యధికంగా రూ.339.02 లక్షలు కేటాయించగా, కమ్యూనిటీ సంక్షేమం, మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి, విద్య, క్రీడ లు, పర్యావరణ రంగాల్లోనూ పలు ప్రాజెక్టులను చేపట్టింది.

**పోర్ట్--సిటీ అభివృద్ధికి ప్రాధాన్యం**

క్రూయిజ్ టెర్మినల్ వద్ద రూ.21.76 కోట్లతో పబ్లిక్ ప్రొమెనేడ్, వాటర్‌ఫ్రంట్ అభివృద్ధి వంటి పను లు చేపట్టింది. భవిష్యత్తులో మల్టీమోడల్ కనెక్టి విటీ, డిజిటల్ అసెట్ మేనేజ్‌మెంట్, వాతావర ణ మార్పులను తట్టుకునే మౌలిక వసతులు, పోర్ట్--సిటీ సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించ నుంది.

93వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పూూ చైర్‌పర్సన్ జె.ఎస్. బింద్రా, డిప్యూటీ చైర్‌పర్సన్ రోష్ని అపరంజి కొరటి అధికారులు, ఉద్యోగు లు, కార్మిక సంఘాలు, ట్రేడ్ వర్గాలు, విశాఖ ప్రజ లకు అభినందనలు తెలిపారు. పోర్ట్ కార్యదర్శి ఎం. శంకర్ బాబు ఈ వివరాలను మీడియాకు విడుదల చేశారు.

# గర్భిణీలకు అండగా ఏఎన్ఎంలు

సురక్షితంగా బర్త్‌హోమ్‌కు తరలింపు



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 6:** మారుమూల గ్రామాల్లోని గర్భిణీలకు సకాలంలో వైద్య సేవలు అందించడంలో ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. గూడెంకొత్తవీధి మండలంలోని దామనపల్లి పంచాయతీ పరిధిలోని దొడ్డికొండ, బొర్రమామిడి, నల్లబెల్లి గ్రామాలకు చెందిన గర్భిణీలను సురక్షితంగా బర్త్‌హోమ్‌కు తరలించేందుకు ఏఎన్ఎంలు చొరవ చూపుతున్నారు. అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉన్న అంబులెన్స్ సేవలను వినియోగించుకుంటూ గర్భిణీలను సురక్షితంగా బర్త్‌హోమ్‌కు తరలిస్తున్నారు. ఏఎన్ఎంలు మంగళలక్ష్మి, పోలమ్మ, ఎంఎల్‌హెచ్‌వీ తనూజలు స్వయంగా దగ్గరుండి గర్భిణీలను బర్త్‌హోమ్‌లో చేర్పించారు.సకాలంలో స్పందిస్తూ ఆరోగ్య సేవలు అందిస్తున్న సిబ్బంది సేవలను స్థానికులు అభినందిస్తున్నారు. మారుమూల ప్రాంతాల్లో అంబులెన్స్ సౌకర్యంతో పాటు ఆరోగ్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించడం పట్ల గర్భిణీల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసుల కొరడా....

- మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్....
- ఇద్దరికి రూ.10 వేల చొప్పున జరిమానా.....
- ఎస్సై తారకేశ్వరరావు వెల్లడి....



**నాతవరం,పెన్ పవర్ (అక్టోబర్ 06)**: మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రజల భద్రతకు ముప్పుగా మారుతున్న వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరిగిందని ఎస్సై తారకేశ్వరరావు తెలియజేశారు. నాతవరం మండలం చెమ్మచింత గ్రామంలోని వినాయకుడి ఆలయం వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలను ర్యాష్‌గా నడుపుతున్న ఇద్దరు యువకులను పట్టుకున్నామని ఆయన తెలిపారు.వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, మంగళవారం నర్సీపట్నం ~ాజీఖీజవీ కోర్టు మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పూరించడం జరిగిందన్నారు.ఈ కేసులను విచారించిన న్యాయస్థానం ఇద్దరికీ ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున జరిమానా విధించడం జరిగిందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనదారుల ప్రాణాలతో పాటు రహదారిపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం పొంచి ఉంటుందని ఆయన హెచ్చరించారు. నిర్లక్ష్యంగా,ర్యాష్‌గా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందన్నారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్‌పై తనిఖీలు,కేసుల నమోదు, చట్టపరమైన చర్యలు నిరంతరం కొనసాగుతాయని ఎస్సై స్పష్టం చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపకుండా, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని ఎస్సై తారకేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సంపద తయారీ కేంద్రం నిర్వహణపై ప్రత్యేక దృష్టి......

- తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి సమర్థవంతంగా నిర్వహించాలి.....
- పంచాయతీ రికార్డులను పక్కాగా నిర్వహించాలి......
- డీఎల్‌పీఓ టీ. కొండలరావు....



**నాతవరం,పెన్ పవర్ (అక్టోబర్ 06):**గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టం చేసి, వ్యర్థాల నిర్వహణలో సమర్థవంతమైన విధానాలను అమలు చేయాలని నర్సీపట్నం డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎల్‌పీఓ) టీ. కొండలరావు సూచించారు.మంగళవారం ఆయన నాతవరంలోని సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి, కేంద్రం నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల సేకరణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తడి, పొడి చెత్తను మూలస్థాయిలోనే వేరు చేసి, వాటిని సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. సంపద తయారీ కేంద్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని ఆదేశించారు.అనంతరం నాతవరం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన డీఎల్‌పీఓ వివిధ రికార్డులను తనిఖీ చేశారు. పంచాయతీ పరిపాలనకు సంబంధించిన రికార్డులను క్రమబద్ధంగా, ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా సిబ్బంది పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కే. మూర్తిబాబు, పంచాయతీ కార్యదర్శి బి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కల సాకారం



పారిశ్రామిక ప్రాంత జర్నలిస్టులకు పత్రికా క్లబ్



**ములగాడ, పెన్ పవర్ అక్టోబర్ 06 :**సమాజానికి నిరంతరం వార్తలు అందిస్తూ, ఎం డా వానలను లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న పారిశ్రామిక ప్రాంత జర్న లిస్టుల దశాబ్దాల కల సాకారమైంది. జర్నలిస్టు లు విధుల అనంతరం విశ్రాంతి తీసుకోవడంతో పాటు సమావేశాలు, చర్చలు నిర్వహించుకునేం దుకు ప్రత్యేకంగా పత్రికా క్లబ్ భవనం అందుబా టులోకి వచ్చింది.ఇప్పటివరకు ప్రత్యేకమైన వేది క లేకపోవడంతో పారిశ్రామిక ప్రాంతంలో పనిచే స్తున్న పాత్రికేయు లు అనేక ఇబ్బందులు ఎదు ర్కొన్నారు. నిత్యం వార్తల సేకరణలో భాగంగా పరుగులు తీసే జర్నలిస్టులకు కొద్దిసేపు కూర్చు నేందుకు, సమాచారాన్ని పంచుకునేందుకు, స మావేశాలు నిర్వహించుకునేందుకు కూడా సరై న సదుపాయం లేకపోయేది. ఈ నేపథ్యంలో పత్రికా క్లబ్ భవనం అందుబాటులోకి రావడం తమకు ఎం తో ఉపశమనాన్ని కలిగించిందని జర్నలిస్టులు పేర్కొన్నారు.

ఫోర్త్ ఎస్టేట్‌గా సమాజంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న పాత్రికేయులకు ఒక శాశ్వత వేదిక కల్పించడంలో సహకరించిన పార్లమెంట్ సభ్యు డు శ్రీ భరత్‌కు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పీ.జీ.వీ.ఆర్ నాయుడు గణబాబు, జీవీఎంసీ అధికారులకు సిబ్బందికి పారిశ్రామిక ప్రాంత జర్నలి స్టుల సంఘం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పత్రికా క్లబ్ కల నెరవేరడం జర్నలిస్టుల సంక్షేమానికి మరో ముం దడుగని సంఘం ప్రతినిధులు తెలిపారు.

## గ్రామ పంచాయితీ నిధులతో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**ఆనందపురం, పెన్ పవర్ అక్టోబర్ 06:**ఆనందపురం గ్రామ పంచాయతీలో కూటమి ప్రభుత్వంలో పల్లె పండగ 3.0లో భాగంగా వి.బి.జి. రాంజీ పథకం ద్వారా 25 లక్షల రూపాయలు నిధులతో ఎన్టీఆర్ కాలనీ మరియు 24 కాలనీ రోడ్ల నిర్మాణానికి కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించినందుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గారికి జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల సందీప్ గారికి కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల మాజి వైస్ ఎంపీపీ మండల క్లస్టర్ ఇంచార్జ్ మీసాల సత్యనారాయణ, గుడిలోవ నీటి సంఘం చైర్మన్ కర్రోతు సత్యనారాయణ, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ మీసాల రామునాయుడు, కూటమి నాయకులు కొట్టాడ రెడ్డి బాబు, శ్రీనాథ్ నారాయణరావు, కొట్యడ లక్ష్మణ్ మూర్తి, లెంక నరసింగారావు , ఆనందపురం మీసాల నాగేశ్వరరావు, ముడసల శ్రీను, బంటుపిల్లి బంగార్రాజు, మజ్జి రాజు, లంకలపల్లి అప్పన్న,ఆనందపురం కల్లుగీత సంఘం సొసైటీ సెక్రటరీ కుప్ప గురువులు, కుప్ప చెంచునాయుడు, ఇమంది శ్రీనివాస్ రావు, కుప్ప రాములప్పడు, పాల్గొనడం జరిగింది..

# గుమ్మడిగొండలో ఘనంగా నల్లకొండమ్మ అమ్మవారి పండుగ.....



అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. ప్రత్యేక పూజలు....

**నాతవరం,పెన్ పవర్ (అక్టోబర్ 6):** మండలంలో గల గుమ్మడిగొండ గ్రామంలో శ్రీ నల్లకొండమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నల్లకొండమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఆలయ పరిసరాలు భక్తుల సందడితో కళకళలాడాయి.ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, గన్నవరం పిఏసిఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి, మాజీ సర్పంచ్ సుర్ల వెంకటరమణ, టిడిపి యువ నాయకులు చింతకాయల ప్రశాంత్,ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రగిరి సిహెచ్సీ వద్ద కాంట్రాక్ట్ వైద్య సిబ్బంది నిరసన.



**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 06 పెన్ పవర్.** భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ వైద్య సిబ్బంది మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు వైద్య సిబ్బంది మాట్లాడుతూ,తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని,అలాగే 100% గ్రాస్ శాలరీ వర్తింప చేయాలన్నారు.ఎన్నో సంవత్సరాలుగా ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న తమకు న్యాయం చేయాలని కోరారు.

# జూనియర్ స్టేట్ మీట్‌లో మన్యం క్రీడాకారుల సత్తా

- 21 పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు.. గుమ్మలక్ష్మీపురం గిరిజన విద్యార్థులకు 12 పతకాలు
- అభినందించిన ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 06 పెన్ పవర్.**కర్నూలు జిల్లా ఆదోనిలో ఈ నెల2నుంచి4వ తేదీ వరకు నిర్వహించిన జూనియర్ స్టేట్ మీట్‌లో పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచి మొత్తం 21పతకాలు సాధించారు.వీటిలో గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన గిరిజన విద్యార్థులు12 పతకాలు సాధించడం విశేషం.పతకాలు సాధించిన క్రీడాకారులు మంగళవారం నాడు గుమ్మలక్ష్మీపురంలోని ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులను అభినందించి,రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసించారు.జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.జూనియర్ స్టేట్ మీట్‌లో బిడ్డిక ప్రణీత రెండు పతకాలు సాధించడంతో పాటు వ్యక్తిగత ఛాంపియన్‌గా నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.బిడ్డిక స్పందన మూడు పతకాలు,ఆరిక దివ్య రెండు పతకాలు,సిహెచ్. ప్రశాంతి రెండు.పతకాలు,బిడ్డిక రోజంతా ఒక పతకం,పూయక సుమిత్ర ఒక పతకం సాధించారు.గిరిజన ప్రాంతాలకు చెందిన విద్యార్థులు క్రీడల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి జిల్లాకు,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి పత్తిక చంద్రమోహన్,కోచ్‌లు,మేనేజర్లు ఆరిక జోగులు,శేఖర్,కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ ఇంజినీరింగ్ మహిళా కళాశాలలో కాగ్నిజెంట్, నాట్‌వెస్ట్ ఉద్యోగ నియామకాలు




**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,అక్టోబర్ 06**
విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్ కళాశాలలో మీడియా ప్రతినిధులు , విలేకరుల సమావేశం నిర్వహించారు. 2027 ఉద్యోగ నియామకాలలో భాగంగా కాగ్నిజెంట్ సంస్థలో 55 మంది విద్యార్థులు, నాట్‌వెస్ట్ సంస్థలో ఇద్దరు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైన విషయాన్ని తెలిపారు .

నాట్‌వెస్ట్ సంస్థలో ఎంపికైన ఇద్దరు విద్యార్థులు సంవత్సరానికి రూ.15 లక్షల వేతన ప్యాకేజీతో, కాగ్నిజెంట్ సంస్థలో ఎంపికైన 55 మంది విద్యార్థులు సంవత్సరానికి రూ.4 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు వేతన ప్యాకేజీలతో ఉద్యోగ అవకాశాలను పొందారు.విలేకరుల సమావేశం ద్వారా సంస్థ సాధించిన ఉద్యోగ నియామకాల విజయాలను మీడియా ప్రతినిధులతో పంచుకోవడంతో పాటు, విద్యార్థుల ఉద్యోగ సామర్థ్యాన్ని పెంపొందించడం, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించడం, నాణ్యమైన ఉద్యోగ అవకాశాలను కల్పించడం కోసం సంస్థ చేస్తున్న కృషిని వివరించారు.కాగ్నిజెంట్ సంస్థలో ఎంపికైన 55 మంది విద్యార్థుల్లో విద్యుత్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం నుంచి ఇద్దరు, సమాచార సాంకేతిక విభాగం నుంచి నలుగురు, కంప్యూటర్ సైన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ విభాగం నుంచి ఆరుగురు, కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజినీరింగ్ విభాగం నుంచి 29 మంది, కంప్యూటర్ సైన్స్ మరియు డిజైన్ విభాగం నుంచి నలుగురు, కంప్యూటర్ సైన్స్ మరియు సైబర్ సెక్యూరిటీ విభాగం నుంచి ఇద్దరు, కృత్రిమ మేధస్సు విభాగం నుంచి ఎనిమిది మంది ఉన్నారు.ఈ విజయం విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు, సామర్థ్య పరీక్షల్లో ప్రతిభ, సమస్య పరిష్కార నైపుణ్యం, సమాచార మార్పిడి నైపుణ్యాలు మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పనిచేసే సన్నద్ధతను ప్రతిబింబిస్తోంది. పరిశ్రమ ఆధారిత శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, సామర్థ్య పరీక్షల శిక్షణ, సమాచార మార్పిడి మరియు వ్యక్తిత్వ వికాస శిక్షణ, ఉద్యోగ నియామకాలకు అవసరమైన సన్నద్ధతపై సంస్థ నిరంతరం చూపుతున్న శ్రద్ధకు ఈ విజయాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి. అరుంధతి మాట్లాడుతూ, ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. విద్యార్థుల అంకితభావం, కృషిని ప్రశంసించారు. కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థల్లో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించడం వారి సామర్థ్యాలకు, అలాగే సంస్థ అందిస్తున్న నాణ్యమైన విద్య, శిక్షణ మరియు వృత్తి మార్గదర్శకత్వానికి నిదర్శనమని తెలిపారు.ఉప ప్రిన్సిపాల్ డాక్టర్ టి. సంధ్యా కుమారి విద్యార్థులు మరియు అధ్యాపకులను అభినందిస్తూ, విద్యా ప్రావీణ్యం, నైపుణ్యాభివృద్ధి మరియు వృత్తి సన్నద్ధత కోసం వారు చేస్తున్న నిరంతర కృషిని ప్రశంసించారు.శిక్షణ మరియు ఉద్యోగ నియామకాల విభాగం డీన్ డాక్టర్ మానేంద్ర సాయి ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. శిక్షణ మరియు ఉద్యోగ నియామకాల విభాగం, అధ్యాపకులు మరియు ఉద్యోగ నియామకాల సమన్వయకర్తల కృషిని ప్రశంసించారు. సాంకేతిక నైపుణ్యాలు, సామర్థ్య పరీక్షలు, సమాచార మార్పిడి, వ్యక్తిత్వ వికాసం మరియు ఇంటర్వ్యూ సన్నద్ధతలో నిరంతర శిక్షణ విద్యార్థుల ఉద్యోగ సామర్థ్యాన్ని పెంపొందించడంలో, ప్రముఖ సంస్థల్లో అవకాశాలను సాధించడంలో ఎంతో దోహదపడిందని తెలిపారు.డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, శిక్షణ మరియు ఉద్యోగ నియామకాల బృందం, ఉద్యోగ నియామకాల సమన్వయకర్తలు ఎంపికైన విద్యార్థులందరినీ అభినందించారు. లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని విజయవంతమైన వృత్తి జీవితాన్ని నిర్మించుకోవాలని ఆకాంక్షించారు.విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్ యాజమాన్యం ఎంపికైన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, నాణ్యమైన వృత్తి అవకాశాలను కల్పించడం మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నిపుణులను తీర్చిదిద్దడంలో తమ నిబద్ధతను పునరుద్ఘాటించింది.ఈ విజయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వహించిన విలేకరుల సమావేశానికి హాజరై, సంస్థకు తమ సహకారం అందించిన అన్ని పత్రికా ప్రతినిధులు, ప్రసార మాధ్యమాల ప్రతినిధులు మరియు విలేకరులకు విజ్ఞాన్ సంస్థ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు .

# గృహ నిర్మాణాలను వేగవంతం చేసి పేద వర్గాల సొంతింటి కలను సాకారం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**కాకినాడ, పెన్ పవర్,అక్టోబర్ 06:** వివిధ ప్రభుత్వ పథకాల కింద మంజూరైన గృహ నిర్మాణాలను వేగవంతం చేసి, లబ్ధిదారుల సొంతింటి కలను సాకారం చేసే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎంఏవై--1.0, పీఎంఏవై--2.0 అర్బన్, పీఎంఏవై--గ్రామీణ్,టిడ్కో తదితర పథకాల కింద మంజూరైన గృహ నిర్మాణాల పురోగతి,లేఅవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన,లబ్ధిదారులకు అవసరమైన సహకారం తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి లేఅవుట్ వారీగా గృహ నిర్మాణాల పురోగతి,లబ్ధిదారుల వివరాలు,అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు,ఇంకా కల్పించాల్సిన సౌకర్యాలపై సమగ్ర సమాచారాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరలో రెవెన్యూ శాఖ అధికారులు, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. తద్వారా గృహ స్థలాల సేకరణ, అందుబాటు తదితర అంశాలపై స్పష్టత వస్తుందని పేర్కొన్నారు.అంతర్గత రహదారులు,అప్రోచ్ రోడ్లు,స్టోన్ ప్లాంటేషన్ తదితర పనులు పూర్తయిన లేఅవుట్లలో తాగునీరు,విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించి,గృహ నిర్మాణాలు ప్రారంభించేలా లబ్ధిదారులను అన్ని విధాలా ప్రోత్సహించాలని సూచించారు. గృహ స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కొత్తగా గృహాలు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను ముందుగానే కల్పించాలని సూచించారు.అదేవిధంగా గృహ నిర్మాణాలకు అవసరమైన నిర్మాణ సామగ్రి సరఫరా,నిర్మాణాల పురోగతి తదితర అంశాల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి లబ్ధిదారుడి గృహ నిర్మాణం నిర్దేశిత దశలకు చేరుకునేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని,నిర్మాణాల్లో ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి గృహాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ,మంజూరైన ప్రతి గృహాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.గాయత్రిరామ్, ఈఈలు కె.ఎస్.ఎం.రెడ్డి, కె.వి.ఎస్.ఎన్.గుప్తా,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి.

-మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ తోట నరసింహం.





**కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్, 06:** స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వైసీపీ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోట నరసింహం పిలుపునిచ్చారు. మంగళవారం కిర్లంపూడి మండలం సింహాద్రిపురం, భూపాలపట్నం గ్రామాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాలలో పదవులు పొందిన వైసీపీ నాయకులకు ఐడి కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి తోట నరసింహం తోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికార దాహంతో ఎన్నికల ముందు ఎన్నో అమలుకాని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలు అడుగుతున్న వైసీపీ నాయకులపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి భయాందోళన గురిచేస్తుందని తోట నరసింహం ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దుయ్యబట్టారు.కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ అంకుటిత దీక్షతో పనిచేయాలని వైసీపీ నాయకులకు,కార్యకర్తలకు తోట నరసింహం పిలుపునిచ్చారు.ఈ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని,భవిష్యత్తులో వై ఎస్ జగన్మోహన్ రెడ్డిని ఈ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం మనందరిపైనా ఉందన్నారు. పార్టీలో ఐడీ కార్డులు పొందిన నాయకులకు కార్యకర్తలకు భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో సింహాద్రిపురం వైసిపి నాయకులు నంది వెంకన్న, కాలపురెడ్డి కాశీవిశ్వనాధం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా కార్యదర్శి బేరి బాబ్జి, జగ్గంపేట నియోజకవర్గం బూత్ కమిటీ అధ్యక్షులు ఆరుబోలు వాసు, భూపాలపట్నం గ్రామ కమిటీ అధ్యక్షులు తిబిరిశెట్టి రామకృష్ణ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కరుటూరి వీర్రాజు,పాఠంశెట్టి కృష్ణమూర్తి,పలికెల గంగరాజు,పాముల చంటిబాబు, వీరబాబు, అడబాల సుబ్బారాయుడు,ఆడారి రాజబాబు,ఓలేటి రాజు, గరగా పెదకాపు,ఆశపు బద్రి అధిక సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యాత్మక ప్రాంతాల్లో ఎంపీడీవో క్షేత్రస్థాయి పరిశీలన

**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 06:** వివిధ గ్రామాల్లో సమస్యాత్మక ప్రాంతాలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఎంపీడీవో ఏ. రాజు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలోని నర్సిపూడి, చొప్పెల్ల గ్రామాల్లో కూటమి నాయకులతో కలిసి ఆయా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. నర్సిపూడిలో భారీగా పేరుకుపోయిన చెత్తను పరిశీలించిన ఎంపీడీవో.. డంపింగ్ యార్డును స్థిరీకరించి, జేసీబీ సహాయంతో చెత్తను తరలించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పెండింగ్లో ఉన్న సబ్‌స్టేషన్ నిర్మాణానికి అధికారుల అనుమతితో స్థలం కేటాయించనున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు. అనంతరం చొప్పెల్లలో రహదారి పక్కన దీర్ఘకాలంగా పేరుకుపోయిన చెత్త, ఇతర సమస్యలను పరిశీలించారు. సీసీ రోడ్డుతో పాటు డ్రెయిన్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీవో రాజు తెలిపారు.చొప్పెల్లలోని ఎస్ఈడబ్ల్యూపీసీ షెడ్ పనితీరును కూడా పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు దునే స్వామినాయుడు, ఉండమట్ల బాలాజీ,సూరపురెడ్డి సత్య, నాగిరెడ్డి మహేష్, కార్యదర్శి పి.రాజుతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జాలి కాదు.. సహకారం, సమాన అవకాశాలు కావాలి- డా. అడ్డాల



కాకినాడ రూరల్, పెన్ పవర్ అక్టోబర్ 6: సెరెబ్రల్ పాల్సీ ఉన్నవారిపై జాలి చూపడం కంటే వారికి సమాజంలో సహకారం, సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని డా. అడ్డాల అన్నారు. ప్రపంచ సెరెబ్రల్ పాల్సీ దినోత్సవం సందర్భంగా స్థానిక రమణయ్యపేటలోని న్యూరో ఆసుపత్రిలో డా. బెజవాడ కామరాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డా. అడ్డాల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 6న ప్రపంచ సెరెబ్రల్ పాల్సీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెరెబ్రల్ పాల్సీతో జీవిస్తున్న వ్యక్తులు,పిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్లపై సమాజంలో అవగాహన పెంచడం,వారి హక్కులు, సమాన అవకాశాల కోసం మద్దతు కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.న్యూరో ఫిజీషియన్ డా. బెజవాడ కామరాజు మాట్లాడుతూ చిన్నతనంలో,ముఖ్యంగా శిశువు మెదడు అభివృద్ధి చెందుతున్న సమయంలో మెదడుకు గాయం కావడం లేదా మెదడు సరిగ్గా అభివృద్ధి చెందకపోవడం వల్ల సెరెబ్రల్ పాల్సీ ఏర్పడుతుందని వివరించారు.దీనివల్ల శరీర కదలికలపై నియంత్రణ తగ్గడం,కండరాల బలహీనత, నడవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు ఎదురవుతాయని తెలిపారు.సెరెబ్రల్ పాల్సీ అంటువ్యాధి కాదని, దీనిపై సమాజంలో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. బాధితులకు విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల్లో సమాన అవకాశాలు, ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రపంచ సెరెబ్రల్ పాల్సీ దినోత్సవానికి చిహ్నంగా ఆకుపచ్చ రంగును ఉపయోగిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్,నిమ్మకాయల వెంకటేశ్వరరావుతో పాటు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్‌విఎస్ విద్యాసంస్థల్లో మెగా జాబ్‌మేళా.

- 87 మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలు
- విద్యా సంస్థల కరెస్పాండెంట్ శ్వేత రమణ




**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, అక్టోబర్ 06:** కాకినాడ జిల్లా కిర్లంపూడిలోని ఎస్‌విఎస్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో వికాస ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. వివిధ రంగాలకు చెందిన 12 కంపెనీల ప్రతినిధులు హాజరై సుమారు 200 మంది విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. విద్యార్హతలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను పరిశీలించి ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా 87 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండెంట్ శ్వేత రమణ తెలిపారు. చదువుతోపాటు విద్యార్థులు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఇటువంటి జాబ్‌మేళాలు దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ఒకే వేదికపై పలు సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను తెలుసుకునే అవకాశం కల్పించడంతో జాబ్‌మేళాకు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ఎస్ రామకృష్ణ, వికాస అసిస్టెంట్ మేనేజర్ ఎన్ పవన్, నరాలశెట్టి సూర్య పర్యవేక్షించారు. వికాస ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వి. రమేష్, వర్మ, రోహిత్ తదితరులు ఇంటర్వ్యూల నిర్వహణలో సహకరించారు. ఎస్‌వీఎస్ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యాసంస్థల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం.

-27 మందికి రూ.14.24 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ



**-ప్రత్తిపాడు,పెన్ పవర్, అక్టోబర్, 06:** అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా అన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 27 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.14,24,274 విలువైన చెక్కులను ఆమె పంపిణీ చేశారు. తీవ్రమైన అనారోగ్యంతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఊరట కల్పిస్తోందని సత్యప్రభ పేర్కొన్నారు. ఆపదలో ఉన్న అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు సీఎం సహాయనిధి అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. లబ్ధిదారులకు సకాలంలో సహాయం అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్, ఏలేశ్వరం మండల టీడీపీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు, యిటంశెట్టి భాస్కరబాబు, అన్నవరం టీడీపీ నాయకులు బొమ్మిడి సత్తిబాబు, మెరపల నర్సయ్య, రాజాల చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మిబాబు, కంచిబోయిన శ్రీను, చింతలూరు టీడీపీ నాయకులు పోలినాటి భగవాన్, తూము కొండబాబు, పోలిశెట్టి శ్రీనివాస్, మదినే దొరబాబు, కోలా ధనబాబు, తటవర్తి సుబ్బారావు, జిగటాపు సూరిబాబు, కొప్పుల బాబ్జి, బుద్రా వాసు, కేలంగి జన, కొయ్యా రమణ తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ పరిశ్రమలో సుస్థిరతపై గెస్ట్ లెక్చర్






✸ భవిష్యత్ తరాలకు పర్యావరణహిత నిర్మాణాలపై అవగాహన

**గండేపల్లి, పెన్ పవర్, అక్టోబర్ 06**:స్థానిక ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం "సస్టైనబిలిటీ త్రూ సిమెంట్ ఇండస్ట్రీ" అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. బీటెక్ ద్వితీయ, తృతీయ, నాలుగో సంవత్సరం సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా సిమెంట్ పరిశ్రమలో సుస్థిరత, పర్యావరణ పరిరక్షణ, ఆధునిక నిర్మాణ విధానాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమానికి వక్తగా జువారీ సిమెంట్ ఏపీ, తెలంగాణ డిప్యూటీ మేనేజర్ ఉప్పలపాటి మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పరిశ్రమల్లో వస్తున్న నూతన ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంతో పాటు వారి విద్యా, వృత్తిపరమైన పురోగతికి దోహదపడుతుందని అన్నారు.
రిసోర్స్ పర్సన్ ఉప్పలపాటి మురళీకృష్ణ సస్టైనబుల్ సిమెంట్‌పై విద్యార్థులకు వివరించారు. పర్యావరణానికి హాని కలగకుండా, భవిష్యత్ తరాలకు ఇబ్బందులు తలెత్తకుండా భవనాలు, మౌలిక సదుపాయాల నిర్మాణంలో సుస్థిర విధానాలను ఎలా అమలు చేయవచ్చో వివరించారు. సస్టైనబుల్ సిమెంట్ తయారీ విధానం, దాని ఉపయోగాలు, నిర్మాణ రంగంలో దాని ప్రాధాన్యతతో పాటు భవిష్యత్ ఉద్యోగ, ప్లేస్‌మెంట్ అవకాశాల్లో ఈ పరిజ్ఞానం ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు.సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ బి. సత్యనారాయణ మాట్లాడుతూ.. ఇలాంటి నిపుణుల ఉపన్యాసాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి రావడంతో పాటు కొత్త విషయాలను నేర్చుకోవాలనే ఆసక్తి, తపన పెరుగుతాయని అన్నారు. కార్యక్రమానికి హాజరైన రిసోర్స్ పర్సన్‌కు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్–మేనేజ్‌మెంట్ ఎం.వి. హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం. సతీష్, డైరెక్టర్–అకడమిక్స్ డాక్టర్ కె. సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరేష్, సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ఆదిత్య యూనివర్సిటీలో ఏఐ ఆధారిత వైర్‌లెస్ కమ్యూనికేషన్‌పై సర్టిఫికేషన్ కోర్సు

✸ 5జీ, 6జీ సాంకేతికతలపై నిపుణుల అవగాహన




**గండేపల్లి,పెన్ పవర్, అక్టోబర్ 06:** గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీలో ఆదిత్య లెర్నింగ్ అకాడమీ, ఈసీఈ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో "కాగ్నిటివ్ మరియు ఏఐ ఆధారిత వైర్‌లెస్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్" అనే అంశంపై ఐదు రోజుల ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సు ప్రారంభమైంది.ఈ కోర్సులో 5జీ, 6జీ వైర్‌లెస్ కమ్యూనికేషన్, ఓఎఫ్‌డీఎం, జీఎఫ్‌డీఎం, నోమా, మాసివ్ మిమో, ఏఐ ఆధారిత సిగ్నల్ ప్రాసెసింగ్, పీఏపీఆర్ ఆప్టిమైజేషన్, స్మార్ట్ వర్టికల్ హ్యాండోవర్, ఏఐ–ఎన్‌హాన్స్డ్ జీఎన్ఎస్ఎస్ తదితర ఆధునిక సాంకేతిక అంశాలపై నిపుణులు అవగాహన కల్పించనున్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ ప్రో–వైస్ ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక వైర్‌లెస్ కమ్యూనికేషన్ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు, పరిశోధకులు, నిపుణులకు అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డా. ఎం.బి. శ్రీనివాస్, ప్రో–వైస్ ఛాన్సలర్లు డా. ఎస్. రమాశ్రీ, డా. ఎ. రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, ఏఎల్ఏ కోఆర్డినేటర్ డా. ఐ. వీరాంజనేయులు, విభాగాధిపతి డా. సి.హెచ్. జానకి దేవి, రిసోర్స్ పర్సన్స్ డా. ఆర్. అనిల్ కుమార్, డా. కె. నారాయణ స్వామి, డా. పాదర్తి విజయ్ కుమార్, డా. ఎ. లక్ష్మి నారాయణ, డా. సి.హెచ్. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో జనరేటివ్ ఏఐ, ఏఐ ఏజెంట్స్‌పై వర్క్‌షాప్




**గండేపల్లి, పెన్ పవర్, అక్టోబర్ 06:**ఆదిత్య యూనివర్సిటీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ (ఏ ఐ అండ్ ఎంఎల్) విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక వర్క్‌షాప్‌ను ఘనంగా ప్రారంభించారు . ఈ వర్క్‌షాప్‌లో ఏఐ అండ్ ఎంఎల్ విభాగానికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌కు ప్రముఖ పరిశ్రమ నిపుణులు డాక్టర్ వెంకీ నాయుడు బాలినేని, హైదరాబాద్ మరియు అవాన్టేజ్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ సి.ఈ.ఓ.మురళీ కృష్ణ ఎం., రిసోర్స్ పర్సన్‌లుగా హాజరై విద్యార్థులకు జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రేట్రై వాల్ ఆగ్మెంటెడ్ జనరేషన్ ఏ.ఐ.ఎ జెంట్స్ తదితర ఆధునిక సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్‌లు మాట్లాడుతూ, ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో జనరేటివ్ ఏఐ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఆధునిక ఏఐ సాంకేతికతలను కేవలం సిద్ధాంతపరంగా కాకుండా ప్రాక్టికల్‌గా నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జనరేషన్ ఏ.ఐ. సహాయంతో తెలివైన అప్లికేషన్లను అభివృద్ధి చేయడం,రేట్రైవాల్ ఆగ్మెంటెడ్ జనరేషన్ ద్వారా వివిధ డేటా వనరుల నుంచి సంబంధిత సమాచారాన్ని సేకరించి ఏ ఐ అప్లికేషన్ సామర్థ్యాన్ని పెంచడం, ద్వారాఏ.ఐ.ఎ జెంట్స్ స్వయంచాలకంగా నిర్ణయాలు తీసుకునే మరియు నిర్దిష్ట పనులు నిర్వహించే ఇంటెలిజెంట్ అప్లికేషన్లను రూపొందించే విధానం విద్యార్థులకు వివరించారు.ు

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

✸ వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి




**రావులపాలెం పెన్ పవర్ అక్టోబర్ 6:**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి పిలుపునిచ్చారు. రావులపాలెంలోని వైసీపీ క్యాంపు కార్యాలయం వద్ద కొమరాజులంక గ్రామ మాజీ సర్పంచ్ కర్రీ వెంకట గోవింద కృష్ణారెడ్డి అధ్యక్షతన గ్రామ పార్టీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న నాయకులు, కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డులను అందజేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరూ కేవలం సభ్యులుగా పరిమితం కాకుండా ప్రజల్లో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని జగ్గిరెడ్డి సూచించారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.
వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత పటిష్టం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి తరపున గళం వినిపించాలన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి నాయకుడు, కార్యకర్తకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో కొమరాజులంక గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

## మాడవీధుల అభివృద్ధి ప్రతిపాదనపై అభ్యంతరాలు

అభిప్రాయాలు, సూచనలు, అభ్యంతరాలు నమోదు చేసిన 4-మాన్ కమిటీ





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 6** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థాన మాడవీధుల అభివృద్ధి, భూసేకరణకు సంబంధించి ప్రతిపాదిత కార్యాచరణపై గ్రామస్తుల్లో నెలకొన్న సందిగ్ధత సమావేశం వేదికగా వెలుగులోకి వచ్చింది. మాడవీధుల్లో నివసిస్తున్న గృహ యజమానులు కమిటీ ప్రతిపాదన తమకు ఆమోదయోగ్యంగా లేదని స్పష్టం చేయడంతో అధికారులు వారి అభిప్రాయాలను నమోదు చేశారు. మాడవీధుల అభివృద్ధి దేవస్థాన అవసరాలకు అనుగుణంగా ఉన్నప్పటికీ, స్థానికుల ఇళ్లు, స్థలాలకు సంబంధించిన అంశాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగాలన్న అభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలిసింది.ఈ నేపథ్యంలో ఆర్‌డీఓ జి.వి.వి. సత్యనారాయణ అధ్యక్షతన 4-మాన్ కమిటీ సమావేశం నిర్వహించింది. సమావేశంలో మాడవీధుల గృహ యజమానులు తమ అభ్యంతరాలను, సూచనలను కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయం తీసుకోవద్దన్న వాదనలు వినిపించినట్లు సమాచారం.సమావేశంలో వ్యక్తమైన ప్రతి అంశాన్ని నమోదు చేసి, గ్రామస్తుల అభిప్రాయాలు, సూచనలు, అభ్యంతరాలతో కూడిన సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. తదుపరి నిర్ణయం ఉన్నతాధికారుల పరిశీలన అనంతరం వెలువడే అవకాశం ఉంది.సమావేశంలో దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ వి. త్రినాథరావు, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ, తహసీల్దార్ ఆర్.డి.శ్రీరామచంద్రమూర్తితో పాటు రెవెన్యూ, పోలీస్, పంచాయతీ శాఖల అధికారులు, దేవాదాయ శాఖ సిబ్బంది, గ్రామస్తులు, మాడవీధుల గృహ యజమానులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉత్సవంలో పోషకాహారంపై అవగాహన



**కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 6**: కాకినాడ 12వ వార్డులో మంగళవారం సీడీపీవో జ్యోతి ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉత్సవ్, పోషణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులతో పోషకాహారం ప్రాధాన్యత, రోజువారీ ఆహారంలో ప్రోటీన్ల అవసరంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి, రాష్ట్ర కార్యదర్శి తుమ్మల సునీత, 12వ వార్డు ఇన్‌చార్జ్ తుమ్మల రమేష్, ఏఎంసీ డైరెక్టర్, బీజేపీ నాయకుడు కొండేటి గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా వర్కర్లను ఘనంగా సన్మానించారు.

## వాడపల్లి వెంకన్నకు భక్తుల కానుకలు





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 6:**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి మంగళవారం తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. స్వామివారి నిలువెత్తు దర్శనం చేసుకున్న భక్తులు అనంతరం ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా రాజమహేంద్రవరానికి చెందిన లక్ష్మీ పెద్దింటి రంగాచార్యులు కుటుంబ సభ్యులతో కలిసి రూ.1,00,116 విరాళాన్ని సమర్పించారు. కొత్తపేటకు చెందిన బండారు నాగేశ్వరరావు ఆలయానికి 460 గ్రాముల వెండి పళ్లెం, సుమారు రూ.1 లక్ష విలువైన కానుకను సమర్పించారు. దాతలను ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించగా, సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు స్వామివారి చిత్రపటాలను బహూకరించారు.

## పల్లె పండుగ 3.0తో గ్రామాలకు మహర్దశ




**రామచంద్రపురం రూరల్, పెన్ పవర్ అక్టోబర్ 6:** పల్లె పండుగ 3.0తో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడి గ్రామాలకు మహర్దశ రానుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. ద్రాక్షారామం మార్కెట్‌లో రూ.79 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, మార్కెట్ షెడ్ (విలేజ్ హాట్) నిర్మాణ పనులకు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, డీఎల్‌డీవో వి. అబ్రహం లింకన్, ఎంపీడీవో పద్మజ్యోతి తదితరులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. రామచంద్రపురం మండలానికి రూ.2.55 కోట్లు, కే.గంగవరం మండలానికి రూ.1.37 కోట్లు కలిపి మొత్తం రూ.3.92 కోట్ల నిధులు పల్లె పండుగ 3.0లో మంజూరైనట్లు తెలిపారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక చొరవతో ద్రాక్షారామం మార్కెట్‌ను ఆధునిక మార్కెట్‌గా అభివృద్ధి చేస్తున్నామని, అగ్నిప్రమాదం అనంతరం వ్యాపారులకు అండగా నిలిచి 122 షాపుల నిర్మాణానికి కృషి చేశారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే సుమారు రూ.250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com